# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 22-01-2025 | ఎడిటర్: కాముల్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 340 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### బిచ్చగాడి పాత్రలో నటుడు ధనుష్

వైవిధ్యమైన పాత్రలతో నటుడిగా తన ప్రతిభను నిరూపించుకున్నాడు తమిళ కథానాయకుడు ధనుష్. ఇప్పటివరకు పలు విభిన్న పాత్రల్లో నటించి గొప్ప నటుడిగా ప్రశంసలు అందుకున్న ఈ నటుడు, త్వరలో బిచ్చగాడి పాత్రలో కనిపించబోతున్నాడు. తెలుగులో పలు చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్ హీరోగా నటిస్తున్న చిత్రం 'కుబేర'.

### దావోస్ లో కళకళలాడిన ఏపీ పెవిలియన్...

దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు సక్సెస్ ఫుల్ గా ముందుకు సాగుతున్నారు. ఇవాళ డబ్ల్యూఈఎఫ్ లోని ఏపీ పెవిలియన్ కళకళలాడింది. ప్రపంచ దిగ్గజ సంస్థల సీఈవోలు, చైర్మన్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. నిన్న తొలిరోజున ఆర్సెలర్ మిట్టల్ గ్రూపు చంద్రబాబును కలవడం తెలిసిందే.



2

## ఛత్తీస్‌గఢ్ ఎన్ కౌంటర్‌లో మావోయిస్ట్ కీలక నేత మృతి..

- కులరైఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఎదురుకాల్పులు
- 14 కు పెరిగిన ఎన్ కౌంటర్ మృతుల సంఖ్య
- భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభ్యం

ఛత్తీస్ గఢ్, జనవరి21,(నిజం చెపుతాం) ఛత్తీస్ గఢ్ లోని రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో మావోయిస్ట్ కీలక నేత మరణించినట్లు తెలుస్తోంది. మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు జయరాం అలియాస్ చలపతి ఈ ఎన్ కౌంటర్ లో చనిపోయాడని పోలీస్ ఉన్నతాధికారులు ప్రకటించారు. చలపతిపై ప్రభుత్వం గతంలోనే రూ.కోటి రివార్డు ప్రకటించిందని తెలిపారు. ఒడిశా బార్డర్ లోని గరియాబండ్ జిల్లా కులరైఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో మావోయిస్టుల కదలికలకు సంబంధించి విశ్వసనీయ సమాచారం అందడంతో భద్రతాబలగాలు సోమవారం గాలింపు చర్యలు చేపట్టాయి.

### మావోయిస్టులు లేని భారత్ దిశగా

# ఇది కీలక అడుగు

**ఒడిశా-ఛత్తీస్ గఢ్ బోర్డర్ లో భారీ ఎన్ కౌంటర్**

- మొత్తం 16 మంది మావోలు హతం
- దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామన్న అమిత్ షా



న్యూఢిల్లీ,జనవరి21,(నిజం చెపుతాం) ఒడిశా-ఛత్తీస్ గఢ్ బోర్డర్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో 14 మంది మావోయిస్టులను భద్రతాబలగాలు కాల్చి చంపాయి. నిన్న జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోలు హతమయ్యారు. దీంతో, మొత్తం 16 మంది మావోలు చనిపోయినట్టు పోలీసు అధికారులు తెలిపారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది గాలింపు జరుపుతున్నారు. మరిన్ని మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉండొచ్చని అధికారులు చెపుతున్నారు.

## జనసేనకు గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేసిన ఎన్నికల సంఘం

అమరావతి,జనవరి21,(నిజం చెపుతాం) పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం శుభవార్త చెప్పింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కు ఈసీ లేఖ పంపింది.



### రాష్ట్రానికి పెట్టుబడులు

# తీసుకురావడమే లక్ష్యం

జనవరి21,(నిజం చెపుతాం) రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యం గా సీఎం రేవంత్ రెడ్డి దావోస్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో తొలి రోజు ఆయన పాల్గొన్నారు.తొలి రోజున గ్రాండ్ ఇండియా పెవిలియన్ ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధికారులతో సహా ఇతర ప్రముఖులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఇక రెండవ రోజు జరిగే పలు కార్యక్రమాల్లో సమావేశాల్లో రేవంత్ రెడ్డి బృందం పాల్గొంటుంది.

- దావోస్లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో పాల్గొన్న సీఎం రేవంత్
- స్త్ర సాంకేతిక అధునాతన పరిజ్ఞానానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యూహాల మార్పు
- దాదాపు మూడు వేల మంది ఈ సదస్సులో పాల్గొంటున్నారు
- అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు సంప్రదింపులు

2

## ఏపీలో 23 వేల కిలోల గోమాంసం పట్టివేత



- అనకాపల్లి జిల్లా వేంపాడు టోల్ ప్లాజా వద్ద గోమాంసం పట్టివేత
- కోల్ కతా నుంచి చెన్నైకు వెలుతున్న కంటైనర్ లో గోమాంసం
- కంటైనర్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

జనవరి21,(నిజం చెపుతాం) ఏపీలో 23 వేల కిలోల గోమాంసం పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వేంపాడు టోల్ ప్లాజా వద్ద గోమాంసం పట్టుబడింది. కోల్ కతా నుంచి చెన్నై వెలుతున్న కంటైనర్ ను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో గోమాంసం పట్టుబడింది. గోమాంసాన్ని అక్రమంగా తరలిస్తున్న కంటైనర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కంటైనర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో గోమాంసాన్ని తరలిస్తున్న కంటైనర్ ను పోలీసులు పట్టుకోవడం గమనార్హం.

### గ్రూప్-1 మెయిన్స్ తేదీలను

## ప్రకటించిన ఏపీపీఎస్సీ

**మే 3 నుంచి 9 వరకు గ్రూప్-1 మెయిన్స్**

- మెయిన్స్ కు అర్హత సాధించిన 4,496 మంది అభ్యర్థులు
- ఈసారి ట్యాబ్ లలో ప్రశ్నాపత్రం

అమరావతి,జనవరి21,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నేడు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించింది.



గ్రూప్-1 మెయిన్స్ కు 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసినట్టు ఏపీపీఎస్సీ కార్యదర్శి తెలిపారు. గ్రూప్-1 మెయిన్స్ కు 4,496 మంది అర్హత పొందినట్టు వివరించారు. ఈసారి మెయిన్స్ ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్ లలో ఇవ్వాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.2023 డిసెంబరులో 89 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించారు. అయితే, ప్రిపేర్ అయ్యేందుకు మరింత సమయం కావాలని అభ్యర్థులు కోరడంతో మెయిన్స్ పరీక్షలు మేలో నిర్వహించాలని నిర్ణయించారు. విశాఖ, అమలాపురం, విజయవాడ, తిరుపతిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

## తొలిరోజే పదిహేను వందల మందికి ట్రంప్ క్షమాభిక్ష..



జనవరి21,(నిజం చెపుతాం) ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే డొనాల్డ్ ట్రంప్ తన మద్దతుదారులకు క్షమాభిక్ష కల్పించారు. ఏకంగా పదిహేను వందల మందిపై ఉన్న కేసులను కొట్టివేయాలంటూ ఆదేశాలు జారీచేశారు. 2020లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. అయితే, ఈ ఓటమిని తట్టుకోలేక 2021 జనవరి 6న ట్రంప్ మద్దతుదారులు హింసకు పాల్పడ్డారు. వేలాది మంది క్యాపిటల్ బిల్డింగ్ లోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించారు.

## సంక్రాంతి సీజన్ లో ఏపీఎస్ఆర్టీసీకి భారీగా ఆదాయం


- సంక్రాంతి డిమాండ్ దృష్ట్యా 9,097 ప్రత్యేక సర్వీసులు నడిపిన ఆర్టీసీ
- ఈ నెల 20వ తేదీ ఒక్క రోజునే రూ.23.71 కోట్ల ఆదాయం
- వరుసగా మూడు రోజుల పాటు రూ.20 కోట్లకు పైగా రాబడి



2

### రాష్ట్రపతి భవన్ లో అందమైన పూల

## చెట్లతో కూడిన అమృత్ ఉద్యాన్



- ఫిబ్రవరి 2 నుంచి సందర్శకులకు స్వాగతం పలకనున్న రాష్ట్రపతి భవన్ లోని పూలతోట

- ఫిబ్రవరి 2 నుంచి మార్చి 30 వరకు సందర్శకులకు అనుమతి
- ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సందర్శన

హైదరాబాద్,జనవరి21,(నిజం చెపుతాం) దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో కొలువైన అందమైన పూలతోట అమృత్ ఉద్యాన్ ఫిబ్రవరి 2 నుంచి సందర్శకులకు స్వాగతం పలకనుంది. ఈ మేరకు రాష్ట్రపతిభవన్ నుంచి ఓ ప్రకటన వెలువడింది. అమృత్ ఉద్యాన్ ను సందర్శించేందుకు ఫిబ్రవరి 2 నుంచి మార్చి 30వ తేదీ వరకు అనుమతిస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వారంలో ఆరు రోజుల పాటు సందర్శించవచ్చని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య సందర్శకులు రావొచ్చని వివరించారు. రాష్ట్రపతి భవన్ లో 15 ఎకరాల్లో ఈ సుందరమైన పూదోట ఉంటుంది. ఇందులో కోలియస్, సెలోషియా, ట్యూబరోస్ తదితర అనే రకాల పూల మొక్కలు, అరుదైన మొక్కలను ఉంటాయి. వీటిలో శీతాకాలంలో పుష్పించే కొన్ని మొక్కలతో ప్రస్తుతం అమృత్ ఉద్యాన్ కనువిందు చేస్తోంది.

### కామారెడ్డి జిల్లాలో పామాయిల్

## తయారీ యూనిట్ ఏర్పాటు

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో యూనిలీవర్ సీఈవో, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ భేటీ
- బాటిల్ క్యాప్స్ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా అంగీకారం



జనవరి21,(నిజం చెపుతాం) ప్రముఖ ఎఫ్ఎంసీజీ యూనిలీవర్ తెలంగాణలో రెండు తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. తెలంగాణలో బాటిల్ క్యాప్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించింది.దావోస్‌లో యునిలీవర్ సీఈవో హెయిన్ షుమాకర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో రెండు ప్లాంట్ల ఏర్పాటుపై వారి మధ్య చర్చ జరిగింది.మన దేశంలో ఇది హిందుస్థాన్ యూనిలీవర్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. యునిలీవర్‌కు ఇప్పటి వరకు తెలంగాణలో చెప్పుకోదగిన యూనిట్ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఈ సందర్భంగా తెలిపింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం యూనిలీవర్ సీఈవో హెయిన్ షుమేకర్, యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెమ్ ఉయిజెన్‌లతో భేటీ అయ్యారు.

# రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**
స్విట్జర్లాండ్ లోని దావోస్లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 55వ వార్షిక సదస్సు మూడు రోజుల పాటు జరుగుతోంది. ఈసారి సమావేశాల్లో 'ఇండస్ట్రీస్ ఇన్ ఇంటిలిజెంట్ ఏజ్' అనే థీమ్ ను వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎంచుకుంది. శాస్త్ర సాంకేతిక అధునాతన పరిజ్ఞానానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యూహాల మార్పు పెరుగుతున్న ఇంధన అవసరాలు సమకూర్చుకోవాలనే ఇతివృత్తంతోనే రౌండ్ టేబుల్ సమావేశాలు, సెమినారు నిర్వహిస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు, రాష్ట్రాల ప్రతినిధులతో పాటు ఆయా రంగాలు,పరిశ్రమలకు చెందిన నిపుణులు, పారిశ్రామికవేత్తలు దాదాపు మూడు వేల మంది ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఇటీవల అమల్లోకి వచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, పునరుత్పాదక ఇంధనం, సంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇంధన ఉత్పత్తితో పాటు హైదరాబాద్లో ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు సంప్రదింపులు జరుపుతున్నాయి.ఈ నేపథ్యంలో దావోస్లో రెండో రోజున పలు కంపెనీల సీఈవోలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారులు సమావేశమవనున్నారు. అమెజాన్, యుని లివర్, స్కై రూట్ ఏరో స్పేస్, సిఫీ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు జరుపుతారు. అనంతరం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సారధ్యంలో వివిధ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు.ప్రధానంగా ఐటీ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు జరుపనుంది. ఈ సందర్భంగా పలు ఒప్పందాలు చేసుకోనుంది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ. 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రానికి ఈసారి భారీ పెట్టుబడులు వస్తాయనే అంచనాలున్నాయి.

# ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో మావోయిస్ట్ కీలక నేత మృతి..

**మొదటిపేజీ తరువాయి..**
ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడడం, కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. పోలీసుల కాల్పుల్లో మొత్తం 14 మంది మావోయిస్టులు చనిపోయారు. చెట్లు, పొదల పక్కన పడి ఉన్న మృతదేహాలను పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ లభ్యమయ్యాయని అధికారులు తెలిపారు.

# సంక్రాంతి సీజన్ లో ఏపీఎస్ఆర్టీసీకి భారీగా ఆదాయం

**మొదటిపేజీ తరువాయి..**
సంక్రాంతి పండుగ వేళ తెలుగు రాష్ట్రాల్లో ఉండే కోలాహలం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సంక్రాంతి సంబరాల కోసం ఎక్కడెక్కడో ఉన్న తెలుగువారు స్వస్థలాలకు చేరుకునేందుకు ఉత్సాహం చూపిస్తుంటారు. దాంతో పండుగకు ముందు, ఆ తర్వాత బస్సులు, రైళ్లు కిటకిటలాడుతుంటాయి. భారీ డిమాండ్ దృష్ట్యా తెలుగు రాష్ట్రాల ఆర్టీసీలు ప్రయాణికుల కోసం సంక్రాంతి సీజన్ లో పెద్ద ఎత్తున అదనపు బస్సులు ఏర్పాటు చేస్తుంటాయి.ఈ నేపథ్యంలో, తాజా సంక్రాంతి సీజన్ లో ఏపీఎస్ఆర్టీసీ రికార్డు స్థాయిలో ఆదాయం కళ్లజూసింది. ఏపీఎస్ఆర్టీసీ ఈ నెల 8 నుంచి 20వ తేదీ వరకు 9,097 అదనపు సర్వీసులు నడిపింది. ఈ నెల 20వ తేదీ ఒక్కరోజునే ఆర్టీసీకి రూ.23.71 కోట్ల ఆదాయం వచ్చింది. మూడు రోజుల పాటు రోజుకు రూ.20 కోట్లకు పైగా ఆదాయం లభించింది. ఈ సంక్రాంతి సీజన్ లో కేవలం ప్రత్యేక బస్సుల ద్వారానే రూ.21.11 కోట్లు వచ్చినట్టు ఏపీఎస్ఆర్టీసీ తెలిపింది.

# అభయాంజనేయ స్వామి దేవాలయానికి అరకేజీవెండి విరాళం



మిర్యాలగూడ, జనవరి 21(నిజం చెపుతాం న్యూస్)రామచంద్రగూడెం బైపాస్ హనుమాన్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం మరియు దేవాలయానికి మిర్యాలగూడ పట్టణానికి చెందిన పడగంటి అశ్వన్ కుమార్ (వెంకటేశ్వర్లు చారి గారి కుమారుడు) అర కేజీ వెండిని మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ సమక్షంలో దేవాలయ కమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ, "అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో విరాళదాతలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని" ఆకాంక్షించారు.కార్యక్రమంలో శాస్త్రి గారు, గొంగటి సైదిరెడ్డి, కోల నాగరాజు, బంటు వంశీ, పోగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.దేవాలయ నిర్మాణంలో పాల్గొనే దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన శివరాత్రి కవిత విద్యాసాగర్



సంస్థాన్ నారాయణపురం,జనవరి21,(నిజం చెపుతాం):నారాయణపురం మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ రూ,30116 రూపాయల విరాళంను కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పందుల వెంకటేష్, పందుల నరసింహ,కొండ శీను,కొండ లింగస్వామి,బొంగువెంకటేష్,పందులనరేష్,పందులజంగయ్య,రాజు,నరసింప్ప,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకుల కిరణ్ కుమార్,తదితరులు,పాల్గొన్నారు.

# కలకత్తాలో ఏఐకేఎస్ జాతీయ సమావేశాలు

**- వ్యవసాయ సంక్షోభంపై జూలకంటి రంగారెడ్డి తీవ్ర విమర్శలు**

మిర్యాలగూడ జనవరి 21 (నిజం చెపుతాం న్యూస్)కలకత్తా నగరంలో జనవరి 20, 21 తేదీల్లో అమరజీవి హరికృష్ణ కోనార్ స్మారక భవనంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ సమావేశాలు అఖిల భారత అధ్యక్షుడు డాక్టర్ అశోక్ దావెలే అధ్యక్షతన నిర్వహించబడుతున్నాయి. ఈ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు.జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, "మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభానికి గురిచేస్తోంది" అని విమర్శించారు. వ్యవసాయ పెట్టుబడులు అధికమవుతున్నా, గిట్టుబాటు ధరలు లేని పరిస్థితి రైతులను ఆత్మహత్యలకు దారితీస్తోందని పేర్కొన్నారు.ఇంకా, వ్యవసాయ సంక్షోభం కారణంగా గ్రామీణ ప్రాంతాలు వెలివైపోతున్నాయిబీ రైతులు పట్టణాలకు వలసవెళ్లి కార్మికులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానాలు కొనసాగుతున్నాయని, రైతులకు మరియు పేదలకు అందించే సబ్సిడీలను తగ్గించి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తున్నారని ఆరోపించారు.మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశ ఐక్యతను ధ్వంసం చేసే ప్రయత్నాలు దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాలు అవసరం" అని జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశాల్లో అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజ్జ కృష్ణన్, మాజీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు అమ్రారామ్, మాజీ ప్రధాన కార్యదర్శి హాన్నన్ మొల్లా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, కార్యదర్శి తీగల సాగర్, పి. జంగారెడ్డి, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.







# సి.పి.ఎస్ రద్దు - పాత పెన్షన్ విధానానికి మద్దతు...

**-టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి**

మిర్యాలగూడ జనవరి 21(నిజం చెపుతాం న్యూస్ ) పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, సి.పి.ఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్యాలగూడ కేంద్రంలో ఈ రోజు వివిధ ఉపాధ్యాయ, అధ్యాపకులను కలిసి ఓట్లను అభ్యర్థించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మంత్రుల కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటికీ సరైన ఫలితం లభించలేదని ఆయన విమర్శించారు. జిపిఎఫ్, జిఐఎస్ లోన్లు, సరెండర్ లీవు బిల్లులు గత ఏడాది నుంచి పెండింగ్లో ఉన్నాయని, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణలో కూడా ఆంధ్రప్రదేశ్లో ఇచ్చినట్లుగా స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ కల్పించి, పెన్షన్ ప్రయోజనాలు అందించాలని పన్నాల గోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు.తాను ఎమ్మెల్సీగా గెలిస్తే, అన్ని యజమాన్య పాఠశాలలు, ఎయిడెడ్ మోడల్ స్కూల్స్, గురుకుల, కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో పద్ధతి ద్వారా వేతన చెల్లింపులను నిర్వహిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ, పన్నాల గోపాల్ రెడ్డికి నల్గొండ జిల్లా టీజేఎస్ పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. విద్యార్థి దశ నుంచే ఉపాధ్యాయ ఉద్యమాల్లో ఉన్న ఆయన, సమస్యలపై ఎల్లప్పుడూ ప్రశ్నించే గొంతుగా నిలుస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లావూరి క్రాంతి



కుమార్, సత్యప్రకాశ్ నాయుడు, పి. జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలి

**- ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు**
**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి**

చౌటుప్పల్,జనవరి 21(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రభుత్వ పథకాలు గ్రామాలలో అమలు చేయాలని ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన గ్రామసభలలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, ప్రభుత్వ పథకాల అమలలో కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉండకూడదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, రాగిరు కిష్టయ్య అన్నారు.మంగళవారం మందోల్లగూడెం గ్రామంలో స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మందోల్లగూడెం, సింగరాయ చెరువు,తూర్పుగూడెం గ్రామాలలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష చేశారు.ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రభుత్వ పథకాలను పేదలకు అందించాలని ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజాపాలనలో అర్హులైన వారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు, రైతుబంధు,రైతు భరోసా మొదలగు అంశాలు అమలు అయ్యే విధంగా బాధ్యత తీసుకోవాలని వారు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల జోక్యం పెరిగి అర్హులకు



కాకుండా ఇష్టానుసారంగా ప్రభుత్వ పథకాల అమలును ప్రోత్సహిస్తున్నారని దీనిపై కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉండకుండా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందెల అధికారులు చొరవ చేయాలని వారు అన్నారు.స్థానికంగా కుక్కలు,కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, బొమ్మలకుంట నుండి సింగరాయ చెరువులకు కాల్వ వెడల్పు చేయాలని, మందోల్లగూడెం పాఠశాల నుండి పర్రెబాయి వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని,బీసీ కమ్యూనిటీ హాల్ కు నిధులు కేటాయించి భవనాన్ని పూర్తి చేయాలని,నీల అంజయ్య ఇంటి నుండి పెద్ద కొండూరు వరకు వీటి రోడ్డు నిర్మాణం చేయాలని,ఎన్జీఆర్ఐ కుంట నుండి బీరప్ప కుంట వరకు పిల్లకాలువ నిర్మాణం చేయాలని, మందోళ్ల గూడెం ప్రైమరీ పాఠశాలలో వంటగది నిర్మించాలని,స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు సింగిల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి,శాఖ కార్యదర్శి కొండ శ్రీశైలం,మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం,మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క సంజీవరెడ్డి,చింతల సుదర్శన్,తడక మోహన్,పొట్ట శ్రీను, మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, నాయకులు ఇట్టబోయిన శేఖర్,చిరిక అలివేలు, సప్పిడి రాఘవరెడ్డి, మంద బుచ్చిరెడ్డి,కస్తూరి లింగస్వామి,కొండే నరసింహ,యాట బాలరాజు,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, పాపగల శంకరయ్య, యాట ముత్యాలు, వల్లూరి వెంకటేశం, కూరెల్ల నర్సిరెడ్డి,సప్పిడి నరేందర్ రెడ్డి, నీల అంజయ్య,పాపగళ్ళ లింగస్వామి,కొండే స్వరాజ్యం,శివ,లెనిన్ తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి...

**- సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు భట్టుపల్లి అనురాధ.**

తుర్కపల్లి, జనవరి 21(నిజం చెపుతాం) :జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం నాడు తుర్కపల్లి సిపిఎం మండల కమిటి సమావేశం కొక్కొండ లింగయ్య అధ్యక్షతన జరిగిన అనంతరం మహాసభల పోస్టర్ ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం తో కలిసి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా భట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ మూడు సంవత్సరాలకు ఒకసారి రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని,ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని





తెలియజేశారు.ఈ మహాసభల సందర్భంగా జనవరి 25 న సంగారెడ్డిలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభలో ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభ , మహాసభలో ముఖ్య అతిథులుగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ , బివి రాఘవులు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు మరియు రాష్ట్ర నాయకత్వం పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం , సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ , సిపిఎం మండల కమిటి సభ్యులు కొక్కొండ లింగయ్య , తూటి వెంకటేశం,గడ్డమీది నర్సింహ,మాతయ్య, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం 2025 నూతన క్యాలండర్ ను ఆవిష్కరణ



**- కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 21(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక కృషి ఐటిఐ కళాశాలలో మహాత్మ గాంధీ యూనివర్సిటీ అనుబంధ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల కోశాధికారి, కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ నిజం చెపుతాం తెలుగు దినపత్రికకు సంబంధించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కళాశాల సిబ్బందితో కలిసి ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిజం తెలుగు దినపత్రిక బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరము ప్రజలకు కళాశాల విద్యార్థులకు,ప్రభుత్వ అధికారులకు,మధ్యలో ఉండి అన్ని కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులకు ఉన్న సమస్యలపై నిరంతరం నిలకడ లేకుండా పనిచేస్తూ...నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజలకు తెలియజేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్, నిజం చెపుతాం తెలుగు దినపత్రిక జిల్లా బ్యూరో శ్రీనివాస్,రమేష్, శ్యామ్,నాగమల్లేష్, సాయి,రేఖ,సురేష్,యాకుబ్,శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు:ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడా లేదు**

రాజపేట,జనవరి21(నిజంచెపుతాం) ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం కాల్వపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఈ పథకాల క్రింద అర్హులైన లబ్ధిదారుల గుర్తించబడిన వారి వివరాలు గోప్యంగా ఉంచకుండా గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఈనెల 26 నుంచి ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఇస్తామని, ఇంకెవరైనా లబ్ధిదారులు ఉన్నచో ప్రత్యేక డెస్కు లు ఏర్పాటు చేసి మళ్లీ ప్రజాపాలన దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు లేక అనేక ఇబ్బందులుపడ్డారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడా లేదని జాబ్ కార్డు ఉండి భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 20 రోజులు పని దినాలు చేసిన వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు.మొదట విడుదల 6000 రెండో విడతగా 6000 అందిస్తామన్నారు. వ్యవసాయానికి సేద్యంగాన్ని యోగ్యం కానీ భూములకు మినహాయించి, ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామసభ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిఆర్డిఓ నాగిరెడ్డి,ఆర్డీవో కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తాసిల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణి,ఎంపీఓ ఆవుల కిషన్,ఏడిఏ శాంతినిర్మల, ఏవో పద్మజ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంజ



నరేష్,కళ్లెం పాండు, కాకల్ల సుధాకర్,లక్ష్మి, మండల పార్టీఅధ్యక్షుడు మహేందర్ గౌడ్, బూడిగే పెంటయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ బాలరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

తుర్కపల్లి,జనవరి 21(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సోమవారం స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై తక్యుద్దీన్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. చదువులతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు అవసరమని అన్నారు. క్రీడలు నిర్వహించడం పట్ల యజమాన్యాన్ని అభినందించారు. ఐదు పాఠశాలల విద్యార్థులు కోకో, కబడ్డీ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతి విద్యాలయాల అధినేత దశరథ గౌడ్ ,డైరెక్టర్ ప్రతిమ, అరుంధతి స్కూల్ కీసర ప్రిన్సిపల్ ప్రసన్న, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, మాంటిసోరి స్కూల్ రాజపేట ప్రిన్సిపల్ లలితాదేవి ,ఉపాధ్యాయ బృందం, పిఈటిల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిపిస్తాం...

**- బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు యెల్లంల శ్రీధర్ రెడ్డి**



మోటకొండూరు: జనవరి 21(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలోని బిజేపి పార్టీ బలోపితం కోసం కృషి చేస్తా అని బీజేపీ మండల అధ్యక్షుడు యెల్లంల శ్రీధర్ రెడ్డి అన్నారు.ఇటీవలి బీజేపీ పార్టీ నూతన మండల అధ్యక్షులు ఎన్నికల్లో భాగంగా ఆయన మోటకొండూరు మండల అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ...నా ఎన్నికకు సహకరించిన బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,రాష్ట్ర నాయకులకు,జిల్లా నాయకులకు మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.మోటకొండూరు మండలంలో బీజేపీ పార్టీ బలోపితమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలవడం కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ ప్రజలు పథకాలు అర్హులందరికీ అందుతాయి

**- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**

చౌటుప్పల్,జనవరి 21(నిజం చెపుతాం): ప్రజా పాలనలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మంగళవారం నుంచి వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుచౌటుప్పల పట్టణ కేంద్రంలో వివిధ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన వార్డు సభలను ఉద్దేశించి మాట్లాడారు.ఇందులో భాగంగా 20వ వార్డుకు సంబంధించి స్థానిక శాదిఖానలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది...1) రైతు భరోసా2) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా3) రేషన్ కార్డులు4) ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారుల ఎంపిక మరియు పారదర్శకత ప్రాధాన్యతనిస్తూ,తేదీ:- 21-01-2025, నుండి 24-01-2025,వార్డు సభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. కావునఅధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయం చేసుకుంటూ వార్డు సభలను విజయవంతం చేయాలన్నారు.ముఖ్యంగా మున్సిపల్ అధికారులు అందరు కూడా వార్డు సభలను దగ్గర ఉండి నడిపించాలని,ప్రజలు ఎవ్వరు కూడా అపోహలను,ప్రత్యర్థి పార్టీలు చేసే అసత్యాలను నమ్మవద్దన్నారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా, వార్డు సభల ద్వారా అప్లికేషన్ చేసుకోవచ్చని, ఎవ్వరు అధైర్య పడొద్దన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనే విషయాన్ని అందరికీ తెలియాలన్నారు.మన రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను మర్చి పోవద్దు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహ రెడ్డి,కౌన్సిలర్



ఎండీ బాబా షరీఫ్, విజయలక్ష్మి బాలరాజు,షాది ఖానా చైర్మన్ కరీం,చోటే బాయ్, ఊడుగు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ ని సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



రాజపేట,జనవరి 21(నిజంచెబుతాం) రాజాపేట మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ కు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామిరెడ్డి, రైతు జేఏసీ మండల కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, సంధిలా భాస్కర్ గౌడ్,మాజీ సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి,నాగిర్తి గోపాల్ రెడ్డి,ఎడ్ల రామచంద్రారెడ్డి, రాజపేట పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం,ఏమ్మా భాస్కర్,అంకతి సుదర్శన్, అకిరెడ్డి నరసయ్య,తోట సత్తయ్య,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ తరహాలో రేషన్ షాప్ ల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి...

**- ఐద్వా సంతకాల సేకరణలో కల్లూరి నాగమణి ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 21(నిజం చెపుతాం)కేరళ తరహాలో రాష్ట్రంలో 14 రకాల నిత్యావసర వస్తువులను పేదలకు రెషన్ షాప్ ల ద్వారా పంపిణీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటి సభ్యురాలు కల్లూరి నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఐద్వా భువనగిరి పట్టణ కమిటి ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, కేరళ తరహాలో 14 రకాల వస్తువులు పంపిణీ చేయాలని ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి నాగమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని కానీ పేదవాడి వేతనం మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి వస్తువుపై జి ఎస్ టి విధిస్తున్న కేంద్ర ప్రభుత్వం ధరల పెరుగుదలకు కారణం అవుతున్న పెట్రోల్,డీజిల్ పైన జి ఎస్ టి విధించకుండా కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం 70శాతం పైగా టాక్స్ వసూలు చేస్తుందని జీఎస్టీ అయితే కేవలం 18 శాతం మాత్రమే. వసూలు చేసేవారని పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.కేరళ రాష్ట్రంలో పేదలకు గోధుమలు,బియ్యం, పప్పు,ఉప్పు,చెక్కర, చింత పండు,సబ్బులు తదితర నిత్యావసర వస్తువులు 14 రకాల వాటిని మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రభుత్వం పంపిణీచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా టౌన్ కమిటీ సభ్యురాలు అంబటి లలిత, నాయకులు అంజలి, సునీత,శరణ్య,



మాధవి,హారిక,అలివేలు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# చెవిలో పువ్వుతో రైతుల వినూత్న నిరసన

రాజపేట,జనవరి 21(నిజంచెబుతాం) రాజపేట మండలంలోని ఉన్న అన్ని గొలుసు కట్టు చెరువులకు కాలేశ్వరం జలాలతో నింపి ఇక్కడి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు జేఏసీగా ఏర్పడి గత నాలుగు రోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ జస్వంత్ మాట్లాడుతూ గంధమల్ల చెరువు నుండి రాజపేట మండలం నుండి పొట్టిమర్రి వాగు ద్వారా నీరు కిందికి పోతుంటే ఆ నీటిని చూసి రాజపేట మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ ద్వారా మల్లగూడెం చెరువు నీరు చేరుకుంటే మండలంలోని అన్ని చెరువులు నిండుతాయని, గతంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీనినిలబెట్టుకోవాలని, భూగర్భజాలలు అడుగంటి పోయాయని చెరువులు నింపి ఇక్కడి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు జేఏసీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

తుర్కపల్లి, జనవరి 21(నిజం చెపుతాం) : నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. వెంకటాపూర్ గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి లు గ్రామ సభలో పాల్గొన్నారు. మండలంలోని వేల్పుపల్లి, కోనాపూర్, పెద్దతండ, బద్దూ తండా, గొల్లగూడెం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ




భరోసా పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, అధికారులు పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# చెవిలో పువ్వుతో రైతుల వినూత్న నిరసన



రాజపేట,జనవరి 21(నిజంచెబుతాం) రాజపేట మండలంలోని ఉన్న అన్ని గొలుసు కట్టు చెరువులకు కాళేశ్వరం జలాలతో నింపి ఇక్కడి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు జేఏసీగా ఏర్పడి గత నాలుగు రోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ జస్వంత్ మాట్లాడుతూ గంధమల్ల చెరువు నుండి రాజపేట మండలం నుండి పొట్టిమర్రి వాగు ద్వారా నీరు కిందికి పోతుంటే ఆ నీటిని చూసి రాజపేట మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ ద్వారా మల్లగూడెం చెరువు నీరు చేరుకుంటే మండలంలోని అన్ని చెరువులు నిండుతాయని, గతంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీనినిలబెట్టుకోవాలని, భూగర్భజాలలు అడుగంటి పోయాయని చెరువులు నింపి ఇక్కడి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు జేఏసీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ ని సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



రాజపేట,జనవరి 21(నిజంచెబుతాం) రాజాపేట మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ కు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామిరెడ్డి, రైతు జేఏసీ మండల కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, సంధిలా భాస్కర్ గౌడ్,మాజీ సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి,నాగిర్తి గోపాల్ రెడ్డి,ఎడ్ల రామచంద్రారెడ్డి, రాజపేట పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం,ఏమ్మా భాస్కర్,అంకతి సుదర్శన్, అకిరెడ్డి నరసయ్య,తోట సత్తయ్య,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రంగానే గ్రామసభ నిర్వహణ

## -ప్రజాపాలనలో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తుల వివరాలు చదివి వినిపించడం తప్ప మరేమీ లేదు -సిపిఎం



వలిగొండ జనవరి 21 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలనలో ఆరు గ్యారంటీల పైన పెట్టుకున్న దరఖాస్తులను గ్రామసభలలో పరిశీలించి లబ్ధిదారుల జాబితాను తయారు చేయకుండా పేరుకే నామమాత్రంగా గ్రామ సభలు జరుపుతూన్నారని సీపీఎం శాఖ కార్యదర్శి కవిడే సురేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోకారం గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ అధికారులు గ్రామ సభలలో కనీస సమాచారం లేకుండా లబ్ధి దారుల వివరాలను అడిగిన ఎవరిని ఎంపిక చేయలేదని ఇంకా ఎంక్వయిరీ జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అంటూ ఎలాంటి చర్చ జరగకుండానే రసాభాస మధ్య గ్రామసభ ముగించారని ఆయన అన్నారు. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెబుతుంటే గ్రామసభలలో అధికారులు లబ్ధిదారులను గుర్తించకపోవడం వెనుక మతలబ్ ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. సంక్షేమ పథకాలు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో లబ్ధి దారుల జాబితా తయారు అవుతదనే విమర్శలు వినిపిస్తూస్తున్నాయని ఆ విధంగా జరిగితే ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. గ్రామంలో మళ్లీ గ్రామసభ జరిపైనా ప్రజలందరి సమక్షంలో లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలని అధికారులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులైన నిరుపేద ప్రజలను గుర్తించి వారికి మొదటి విడుతలోనే న్యాయం చేయాలని అన్నారు. పేరుకు గ్రామసభ నిర్వహించామని చెప్పుకోవడానికే తప్ప మరొకటి ఏమీ లేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

# కేసుల కోసం జగన్ ఢిల్లీకి .. అభివృద్ధి కోసం చంద్ర బాబు హస్తినకి...

**- నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింధి నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది చంద్రబాబు.**

**- సీఎం కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయం..కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 21 : -...ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారమని వేలది మంది తెలుగు ప్రజలు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ ను పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ శాసన సభ్యురాలు పిల్లి అనంత లక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు వలసపాకల లోని తమ నివాసం వద్ద పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ తేదేపా కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంటు సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ. 11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమని, నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీ వెళ్ళేవాడని విమర్శించారు.. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తీనాకు వెళ్ళి వస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తీన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టిక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కూమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందని నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందన్నారు. 1994లో నష్టాల పేరుతో బీఐఎఫ్ ఆర్ ప్రమాదం ఏర్పడితే.. దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా.. ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించిందని అందుకు ఎర్రన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తు చేసారు. 1998లో



నాటి ప్రధాని వాజ్ పేయ్ తో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారన్నారు.. కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎఫ్ఆర్కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్వీటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంట్ను కూడా ఏర్పాటు చేశారన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందని తెలిపారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది... నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది చంద్రబాబేనని .. తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారం...

**- దగ్గుమళ్ల ప్రసాదరావు**

చిత్తూరు (నిజం చెపుతాం)చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసావిశాఖ ఉక్కు ప్లాంట్ను పునరుజ్జీవింప చేయడానికి అన్ని రకాల సహకరిస్తున్న ఎన్డీఏ సర్కార్లితెలుగోళ్ళ త్యాగ ఫలం విశాఖ ఉక్కు విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే నినాదంతో తెలుగోళ్లు విరోచితంగా కలిసి పోరాడి, ఎన్నో త్యాగాలు చేసి సాధించు సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ఆంధ్రప్రదేశ్ కు మణిహారమన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా సాధ్యమైందన్నారు. విశాఖ ఉక్కు ప్లాంట్ను పునరుజ్జీవింపజేయడానికి ఎన్ డి ఏ సర్కార్ అన్ని రకాల సహకరిస్తుందని ఆయన అన్నారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యుని హోదాలో.., కలకత్తాలో జరిగిన జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ సమావేశానికి హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు..., విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు హస్తినకు వెళ్లినా.., ఏపీకి శుభవార్త తీసుకొస్తున్నారని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.., విశాఖ ఉక్కు కర్మాగారం అభివృద్ధి కోసం, కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్లో 11.440 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీని ప్రకటిస్తూ.. ఆమోద ముద్ర వేయడమే దీనికి నిదర్శనం అన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారంటే... తన స్వప్రయోజనాల కోసమే తప్పు.., రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేసిన దాఖలాలు లేవని, వైకాపా అధినేత జగన్ బాధ్యతా రాహిత్యాన్ని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ గుర్తు చేశారు. అంతేకాకుండా విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేసి, దోచుకోవాలని నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేశారని, ఈ విషయం రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసునన్నారు. అయితే ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు నడుంబిగించి, ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖపట్నం సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు రావడానికి కృషి చేసింది టిడిపి ప్రభుత్వమేనని.., 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్న



విషయాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ గుర్తు చేశారు. అప్పుడు నష్టాల్లో ఉన్న ఉక్కు కర్మాగారాన్ని కాపాడింది..., నేడు తీవ్ర సంక్షోభంలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది కూడా.., ఎన్డీఏ నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తెలియజేశారాయన. ఈ విషయాలంన్నింటినీ.. పక్కదారి పట్టించేందుకు వైకాపా చేసిన తప్పుడు ప్రచారాలు అన్నీ ఇన్నీ కావని.., విజ్ఞులైన ప్రజలు వీటిని నమ్మే స్థితిలో లేరన్న సత్యాన్ని వైకాపా నేతలు గ్రహించాలని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు వారికి హితవు పలికారు.

# బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన:- డాక్టర్ డి.ఆశ

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 21తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిజోనల్ మలేరియా డాక్టర్ డి.ఆశ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు దీనిలో భాగంగా జ్వరం నమోదుకేసులు,డెంగ్యూ టెస్ట్ లు, ల్యాబ్ ను పరిశీలించి ఫీల్డ్ విజిట్ చేసి పరిసరాలను,దోమల నిల్వ ప్రదేశాలను, దోమలలార్వాపరిశీలించి, మలేరియా మరియు డెంగ్యూ దోమల లార్వాను సేకరించి పరీక్షలు నిమిత్తం రాజమహేంద్రవరం తీసుకెళ్లారు అలాగే రాజరావు పేట, జువ్వలదొడ్డి ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి దోమలపై అవగాహన కల్పించుట దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నివారణచర్యలు ప్రజలకు మరియు ఆరోగ్యకార్యకర్తలకు ఆశాల సమక్షంలో తెలియజేశారు. అలాగే పిహెచ్ సి ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దుర్గాదేవి మరియు యు రమేష్ సబ్ యూనిట్ ఎన్ సత్యనారాయణ, జే యం వో ఆఫీస్ సూపర్వైజర్ సతీష్, సిహెచ్ఓ వి సుహాసిని,పీహెచ్ఎన్ ఎం వి ప్రభావతి, ఫీల్డ్ సూపర్వైజర్ రవిశంకర్, కీటక శాస్త్ర సర్వే సిబ్బంది పీ హెచ్ సి.సిబ్బంది, ఆశకార్యకర్తలు మరియు మగ ఆడ ఆశావేత్తలు పాల్గొన్నారు



# నకిరేకల్లో 18 వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమము


జనవరి 21 నకిరేకల్ ( నిజం చెప్తాం )ఈ రోజు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన లో భాగంగా స్థానిక 18 వ వార్డు లో నిర్వహించిన వార్డు సభకు ముఖ్య అతిథిగా హాజరైన శాసన సభ్యులు శ్రీ వేముల వీరేశం సభకు అధ్యక్షత వహించిన వార్డు కౌన్సిలర్ దైద స్వప్న రవీందర్ ఈ సందర్భంగా స్థానిక సభ అధ్యక్షులు మాట్లాడుతూ వార్డుకు సంబంధించిన వడ్డెర బస్తీ కి మంత్రి గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కమ్యూనిటీ హాల్ ను కేటాయించిన హామీని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం లో అయినా ఈ కమ్యూనిటీ హాలు ను స్థానిక శాసన సభ్యులు చొరవ తీసుకోని పూర్తిచేయాలని కోరడం జరిగింది. అన్ని వర్గాల పేద ప్రజలు ఉన్న వార్డు ఈ 18 వ వార్డు. ఈ వార్డులో ఇందిరమ్మ ఇల్లులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా దాదాపు 100% అర్హులున్న వార్డు ఈ 18వ వార్డు కావున అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని కోరడం జరిగింది. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల విషయంలో వార్డు కౌన్సిలర్ తెలియకుండా అధికారులు



నిర్లక్ష్యం చేయడం జరిగింది కాబట్టిఇప్పటికైనా ఇటువంటి జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ వార్డు గత మూడున్నర సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు కావున ఈ వార్డు అభివృద్ధి కి అభివృద్ధి నిధులు కేటాయించాలని స్థానిక శాసనసభ్యులు గారిని కోరడం జరిగింది.

# నూతన డీఎస్పీ రఘువీర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన లయన్ డాక్టర్ జి.వి రావు...

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్..జనవరి 21నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా( డి.ఎస్.పి) భాద్యతలు స్వీకరించిన బి. రఘువీర్ ను మోడరన్ విద్యాసంస్థల అధినేత,లయన్,డాక్టర్ జి.వి.రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రఘువీర్ ను జి. వి.రావు ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం రావు మాట్లాడుతూ.... యువ ఆఫీసర్ పట్టణానికి డివిజనల్ పోలీస్ అధికారిగా రావడం సంతోషదాయకం అన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నమ్మకానికి అమ్మలాంటిది బీజేపీ..

**- నాడు ఒదిగాను నేడు ఎదిగాను**
**- జిల్లా బీజేపీ నూతన అధ్యకుడు అక్కమ్మ తోట రామకృష్ణ**
**- కర్నూలు బీజేపీ పార్టీ అభివృద్ధి కృషి చేస్తా**

ఆదోని జనవరి21 (నిజం న్యూస్ డివిజన్ రిపోర్టర్ శంకర్) మంగళవారం కర్నూలు జిల్లాలో జరిగిన బీజేపీ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నూతనంగా జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులుగా కౌతాళం మండలానికి చెందిన అక్కమ్మ తోట రామకృష్ణ ను ఎన్నుకుంది జిల్లా పగ్గాలు చేపట్టిన అక్కమ్మ తోట రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని మీడియాతో చెప్పారు సమావేశంలో కొన్ని ఆసక్తికరమైన అంశాలను ప్రస్తావించారు ముఖ్యంగా ఎంతో మంది బీజేపీ పార్టీ ఎపిలో బలమైన పార్టీ కాదని చెప్పినా తాను వినలేదని తాను నమ్మిన బీజేపీ పార్టీ తనకు ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పిందని అన్నారు బీజీపీలోకి రావడానికి కర్ణాటకలో ఎమ్మెల్సీగా ఉన్న తన పెదనాన్న ప్రధాన కారణం అన్నారు తాను ప్రజల పక్షం నిలబడి పోరాడడానికి ఏపార్టీ బాగుంటుందో అన్న సమయంలో తన పెదనాన్న బీజేపీ పార్టీ నీకు అన్ని విధాలా మంచి సిద్ధాంతాలు కలిగిన పార్టీ అని చెప్పడం తో బీజేపీలో కి రావడం జరిగిందన్నారు మంత్రాలయం నియోజకవర్గ లో ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో ప్రజా సమస్యలపై పోరాడి ప్రజాబిమానం పొందారు ఆనాడు తనకు బీజేపీ పార్టీ జిల్లా పదవులు ఇచ్చినా వద్దని తాను కింది స్థాయి నుండే ఎదుగాలన్నది తన సిద్ధాంతమన్నారు అందుకే ముందుగా కౌతాళం మండలం బిజెపి అధ్యక్షుడుగాను ఉపాధ్యక్షుడు గాను ఓబీసీ మోర్చా,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గాను పదువులను చేపట్టి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసి అంచెలంచెలుగా కష్ట పడి ఎదిగానని నమ్మకానికి అమ్మలాంటిది బీజేపీ పార్టీ అని నమ్మి పనిచేసి కౌతాళం మండలంలో బీజేపీ పార్టీని బలోపేతానికి కృషి చేశానన్నారు అయితే జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తున్న తనకు కునిగిరి నీలకంఠ జిల్లా సెక్రటరీ గా తనని ప్రకటించినా తన లక్ష్యం అధికాదని జిల్లా వ్యాప్తంగా బీజేపీ పార్టీని బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యం అన్నారు అందుకే జిల్లా అధ్యక్ష పదవి ఆశించడంలో తప్పు లేదని అన్నారు అప్పుడు వద్దు అన్నాను ఇప్పుడు కావాలని ఆశించానని అన్నారు ఎందుకంటే జిల్లాలో ఉన్న అన్ని ప్రజా సమస్యలు పై తనకు అవగహన ఉందని వాటిని ఎలా పరిస్కరించాలో పెద్దల సహారంతో ముందుకు వెళ్తానని అన్నారు జిల్లా అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ కార్యకర్తలు పై జరుగుతున్న దాడులు భవిష్యత్ జరక్కుండా చూస్తానని కింది స్థాయి కార్యకర్తలు తమ సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి లో ఇన్ని రోజులు ఇబ్బందులు పడ్డారని నేటి నుండి ఇక అలాంటి పరిస్థితి ఉండదని అన్నారు కూటమి ప్రభుత్వ లో అధికారంలో ఉన్నామని ఇక ముందు అలాంటి పరిస్థితి రాబోదని అన్నారు స్థాయికి మించిన పదవులు ఆశించవద్దని స్థాయికి తగ్గ పదువులను ఆశించడంలో తప్పులేదన్నారు అర్హతఉన్నవారికి పార్టీ పెద్దలతో కలిసి కూటమిలో భాగంగా మనకు రావాల్సిన





వాటాల కోసం కూటమి నాయకులతో చర్చించి అందరి సకారంతో ముఖ్యంగా ఎమ్మెల్యే పార్థసారథి నాయకత్వంతో జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నుండి అధ్యక్షులు కార్యకర్తలు తదితర బిజెపి శ్రేణుల పాల్గొన్నారు

## పురపాలక సంఘ పరిధిలోని సమస్యల పట్ల పరిష్కారం దిశగా దూసుకుపోతున్న బాపట్ల మున్సిపల్ కమిషనర్









బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్నం 14వ వార్డులోని నీటి సమస్య విషయం తెలుసుకునే వెంటనే స్పందించిన బాపట్ల మున్సిపల్ కమిషనర్రఘునాథరెడ్డికిధన్యవాదాలుతెలియజేసినకాలనీవాసులు ... అలాగే ఏఈ ప్రసాదు, డిఈ కృష్ణారెడ్డి కి ,వాటర్ ఇంచార్జ్ హరి కి పిట్టర్ చిరంజీవికి కాలనీవాసులు అభినందనలు తెలియజేశారు గత కొన్ని రోజులుగా వాటర్ పైప్ లైన్లు మార్చే క్రమంలో కొన్ని ప్రాంతాల్లో నీటి సమస్య ప్రసారమాధ్యమాలు ద్వారా తెలుసుకొని వెంటనే తనదైన శైలిలో పని పూర్తి చేయటం . అన్న క్యాంటీన్ విజిటింగ్ కానీ ,మార్కెట్ ప్రాంతాల్లో సమస్యల పట్ల పరిష్కారం చూపటంలో కానీ తనదైన శైలిలో ఎక్కడ సమస్య అక్కడే తీరుస్తున్నారు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు

## రాష్ట్రంలోని యుద్ధవీరుల సమాచారంతో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రణ అద్భుతం

**- తాండ్ర సాంబశివరావు**



బాపట్ల (నిజం చెపుతాం) గుంటూరులోని జిల్లా సైనిక వెల్ఫేర్ కార్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైనిక్ వెల్ఫేర్ ఆంధ్ర ప్రదేశ్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు కి అందజేస్తున్న ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా మరియు సూపరింటెండెంట్ ఆనందరావు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యుద్ధవీరుల సమాచారమే కాకుండా మాజీ సైనికుల సంక్షేమం గురించి కూడా తెలియ జేసే విధంగా ముద్రించబడిన డిపార్ట్మెంట్ ఆఫ్ సైనిక్ వెల్ఫేర్ క్యాలెండర్ ను బాపట్ల మాజీ సైనికుల కోసం అందించిన %గ్గాదీ% ఆఫీసర్ గుణ షీలా మరియు డైరెక్టర్ బ్రిగేడియర్ వి వెంకట రెడ్డికు ధన్యవాదాలు తెలియ జేసిన బాపట్ల జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మరియు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు.

.

## విద్యార్థులే ఉపాధ్యాయులైనా వేళ




మహాదేవపూర్ (భూపాలపల్లి) జనవరి 21 (నిజం చెపుతాం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరారంలో మంగళవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, పాఠ్యాంశాలను బోధించారు. డిఈఓ గా కుమారి భవ్యశ్రీ , హెచ్ఎం గా అభినేశ్వర్ మణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో, హెచ్ఎం, మరియు ఉపాధ్యాయుల అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు జరుపుల రవీందర్,ఎం.వెంకటేశ్వర్లు, పల్నాటి సతీష్, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, సిహెచ్.కవితా, పి.కార్తీక్,డి.మనోహర దేవి, వి.మేరీ భాయి,వి.సునీల్, ఎం.చంద్రమౌళి, జి. నగేష్, టి. గోపికృష్ణ, పి.కవిత, ఎం.రామన్న,శ్రీనివాస్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాలుగు సంక్షేమ పథకాల మీద గ్రామ సభ నిర్వహించిన స్పెషల్ అధికారి పిఆర్ డిప్యూటీ శిరీష



వేలేరు జనవరి21( నిజం న్యూస్ ) హనుమకొండ జిల్లా వేలేర్ మండలంలోని కన్నారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాల మీద కన్నారం గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రజల సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. పి ఆర్ డిప్యూటీ శిరీష మాట్లాడుతూ కన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 540 దరఖాస్తు చేసుకోగా సొంత ఇల్లు కలిగి పెంకుటిల్లలో ఉన్నవారు220 లబ్ధిదారుల గా గుర్తించారు. అంతేకాకుండా సొంత జాగా లేకుండా ఏడుగురు లబ్ధిదారులు ఉన్నారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భూమి లేని నిరుపేదలుగా 2023 మరియు 2024 సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారిని 22 మందిని లబ్ధిదారులుగా ప్రకటించారు. రేషన్ కార్డులు సుమారుగా కుటుంబ సమగ్ర సర్వేలో 30 మంది అప్లై చేసుకోగా వారికి లబ్ధిదారులుగా గుర్తించారు, 78 మంది ఎమ్మార్వో లాగిన్ లో ఉండగా 161 ప్రజా పాలనలో అప్లై చేసుకోవడం జరిగిందన్నారు,రైతు భరోసాలో గుట్టలకు కాకుండా వ్యవసాయ సాగు భూమికి రైతు భరోసా వేయడం జరుగుతుందని మాట్లాడారు. వేలేరు మండల ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికీ వర్తిస్తాయని నిరంతర ప్రక్రియ ని ఎవరైనా పేర్లు లిస్టులో రాకుంటే మండల ప్రజా పరిషత్ లో అప్లై చేసుకోవచ్చని ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మాట్లాడారు. నాలుగు సంక్షేమ పథకాలను గ్రామసభలో గ్రామ కార్యదర్శి సంక్షేమ పథకాలలిస్టు చదివి వినిపించారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ హేమ నాయక్, ఏఈఓ విజయ్ ఎన్ఆర్ఈజీఎస్ మండల టెక్నికల్ అసిస్టెంట్ ప్రదీప్, గ్రామ కార్యదర్శి రవీందర్, కారోబార్ సతీష్, ఫీల్ అసిస్టెంట్ రజనీకాంత్,గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల చందర్, ఎలబోయిన,కొమురయ్య, మద్దిక మల్లయ్య, ఇరుగు సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య...





బయ్యారం:జనవరి. 21.(నిజం చెపుతాం)ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో రెండు లక్షల 49 వేల రూపాయల సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం మండలంలో జరిగింది.ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న వారు బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన తొట్టి సోమలక్ష్మి,కొత్తపేట గ్రామ పంచాయతీ ఎన్టీఆర్ కాలనీ చెందిన పెండ్యాల సామ్రాజ్యం 60 వేల రూపాయలు ,బీసీ కాలనీ చెందిన ముత్త శెట్టి తిరుపతయ్య 60 వేల రూపాయలు, రామలయం సెంటర్ చందిన భారతమ్మ 50 వేల రూపాయలు, అల్లిగూడెం గ్రామానికి చెందిన పాయం సమ్మక్క 22 వేల రూపాయలు,కుటుంబ నరసింహారావు 26,వేల 500 వందలు, మాడే సీతారాములు 23,వేలు రూపాయలు, డి.ధర్మ కొత్త తండా 18 వేల రూపాయలు చెక్కులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మెరుపుల శీను,వెంకటపతి బొమ్మకంటి రాంబాబు,బోడ సాయిక్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# జికేఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణి...




బయ్యారం:జనవరి. 21.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని బయ్యారం (బాలికల) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గుగులోతు కౌసల్య లక్ష్మన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ %ఉ%రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చొరవతో “ఆల్ ఇన్ వన్” పుస్తకాలను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నెల్లికుదురు మండలం రత్తిరాం తండా నివాసి అయిన గుగులోత్ జగన్ తన తల్లిదండ్రులు గుగులోత్ కౌసల్యా లక్ష్మణ్ పేర్ల మీద జి కె ఎల్ ఫౌండేషన్ స్థాపించి అమెరికాలో ఉండి ఇక్కడ విద్యార్థుల కోసం ఆలోచించి సహకారం అందించడం చాలా గొప్ప విషయమని అభినందించారు.ఈ కార్యకమానికి ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి పి. దేవంద్రచారీ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దాతలు ఇచ్చిన స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకొని పరీక్షలకు బాగా సన్నద్ధం అయ్యి 100 శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకోవాలని సూచించారు. పరీక్షలకు రెండు నెలలు సమయం మాత్రమే ఉన్నందున ప్రణాళిక బద్దంగా ఇష్టంగా చదవాలని కోరారుఈ కార్యక్రమ%శీ%లో స్ఫూర్తి ఎడ్యుకేషనల్%ఉ%రూరల్ డెవలప్ మెంట్ అధ్యక్షలు రామసహాయం శ్రీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సహాకారం అందించాలనే సంకల్పంతో ఈ ఫౌండేషన్ లు స్థాపించడం జరిగిందని ఈ సహకారాన్ని వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించి భౌవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు రాబోయే రోజుల్లో మా రెండు సొసైటీల కలిసి ఎక్కువ మంది విద్యార్థులకు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జి కె ఎల్ ఎఫ్ ప్రతినిధులు భూక్య సంధ్య,చెడుపాక యాకయ్య,స్ఫూర్తి ఎడ్యుకేషన్ సభ్యులు ఉపేందర్ రెడ్డి.వెంకట్ రెడ్డి.పాఠశాల ఉపాద్యాయులు, గాయత్రీ.వనజ.విజయలక్ష్మి, పల్లవి,సరిత, నాగలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మోటార్ యూనియన్ అధ్యక్షునిగా జిలుకర దామోదర్



తొర్రూరు జనవరి 21 (నిజం చెప్పుతాం)తొర్రూరు మోటార్ ఓనర్లు, డ్రైవర్ల యూనియన్ అధ్యక్ష పదవికి మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి జిలుకర దామోదర్ ఎన్నికయ్యారు.మొత్తం 227 ఓట్లకు గాను 140 ఓట్లు దామోదర్ కు పోలయ్యాయి. ప్రత్యర్థి పై 47 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించాడు.దామోదర్ విజయంతో యూనియన్ సభ్యులు టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు.నూతన యూనియన్ అధ్యక్షుడిని యూనియన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు జిలుకర దామోదర్ మాట్లాడుతూ...స్థానికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో మోటారు వాహనాల డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. మోటార్ వాహనదారులకుసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పావలా వడ్డీకే రు ణాలు ఇవ్వాలని, డ్రైవర్లకు ఇంటిస్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మోటారు ఓనర్లు, డ్రైవర్ల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన ఓనర్లు, డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## పదవి కాలం ముగిసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్లబ్ కమిటీనినే మళ్లీ యధావిధిగా ఎన్నిక



తొర్రూర్ జనవరి 21(నిజం చెప్పుతాం)మండల పరిధిలోని హరిపిరాల గ్రామంలో గల అంబేద్కర్ యూత్ క్లబ్ ఏర్పడి రెండు సంవత్సరాలు పదవి కాలం పూర్తయిన సందర్భంగా ఉన్న కమిటీ నే మళ్లీ యధావిధిగా ఎన్నిక చేయడం జరిగిందని అంబేద్కర్ యూత్ క్లబ్ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యక్షులు తలారి అశోక్ ప్రధాన కార్యదర్శి తలారి మధువన్, కోశాధికారులు టి.మురళి టీ.నరేష్,డి.చంటి, ఉపాధ్యక్షులుటి.సాయికుమార్, టి.వెంకటేష్సహాయ కార్యదర్శిలు టి.విష్ణువర్ధన్, డి.అజయ్,ఎం.అరుణ్ కుమార్క్రీడ కార్యదర్శులు బి.అరవింద్,పి. సుధీర్,పి.వెంకటేష్,టి.సునీల్ సంస్కృతిక కార్యదర్శులు టీ.అనిల్,టీ.మధుకర్,పి.బాలరాజు, లైబ్రరీ కార్యదర్శిలు టీ.అభిలాష్,టీ.శ్రీకాంత్ న్యాయ సలహాదారులు యాకంభ్రం గౌస్ ప్రచార కార్యదర్శి టీ.సైదులు గౌరవ సలహాదారులు కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. కమిటీ మూల కారణం స్వచ్ఛందంగా పేదవారికి సహాయం చేయడం ప్రతి సంవత్సరం పదవ తరగతి నుండీ పన్నెండవ తరగతి వరకు మంచి మార్కులు వచ్చిన వాళ్లను ప్రతి సంవత్సరం శాలువాలతో అభినందించడం జరుగుతుంది..ఇందులో భాగంగా కమ్యూనిటీ హాల్లో ప్రతిరోజు సాయంకాల సమయంలో స్కూల్ చెప్పిన పాఠాలను హోమ్ వర్క్ రాపించడం చదివిపించడం చెప్పడం జరుగుతుంది.

# అసలు ఆ లాడ్జిలో ఏం జరుగుతుంది?...

- నెలల కమానం ఆ లాడ్జిలో రూములు తీసుకొని నివాసముంటున్న ఓ వర్గానికి చెందిన నాయకులు.
- నెలల కొద్ది లాడ్జిల్లో రూములు కిరాయికి తీసుకొని ఉంటున్న వీరు అసలు కిరాయి కడుతున్నారా?.
- స్థానిక పోలీస్ స్టేషన్కు కూత వేటు దూరంలో ఉన్న ఈ లాడ్జిలో అసలు ఏం జరుగుతుంది?.
- రాత్రిపూట విందులు వినోదాలా? ఉదయం పూట సెటిల్మెంట్లా?.
- ఒక్కరోజు ఆ లాడ్జిలో ఉండాలంటే వేల రూపాయలు కట్టాలి, మరి అలాంటిది నెలల కమానం ఉంటున్న వీరికి డబ్బు ఎవరు కడుతున్నారు?.
- ఈ లాడ్జిలో ఉంటున్న ఒక వర్గానికి చెందిన నాయకులు భూములు సెటిల్మెంట్ చేస్తున్నారా? ప్రభుత్వ ఉన్నతాధికారులపై ఆరోపణలు చేస్తూ వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా?.
- ఇంత జరుగుతున్న పోలీసుల నజర్ ఈ లాడ్జి మీద పడలేదా?.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 21, (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణానికి నడిబొడ్డులో ఉన్న ఒక లాడ్జిలో ఒక వర్గానికి చెందిన నాయకులు నెలల కమానం తీష్ట వేసి భూముల సెటిల్మెంట్లు, ఉన్నతాధికారుల మీద అవినీతి ఆరోపణలు చేస్తూ బ్లాక్మెయిల్ చేస్తున్నారా?. అసలు ఒక్క రోజు లాడ్జిలో ఉండాలంటే వేల రూపాయలు కట్టాలి. అలాంటిది నెలల కమానం ఉంటున్న వీరికి లాడ్జి డబ్బులు ఎవరు చెల్లిస్తున్నారు?.రాత్రి కాగానే లాడ్జిలోని వీరి రూముల్లో విందులు వినోదాలు. ఉదయం కాగానే భూ సెటిల్మెంట్ లు, జిల్లా ఉన్నతాధికారుల మీద అవినీతి ఆరోపణలు చేస్తూ మీడియాకు ఇవ్వడం, తద్వారా ఉన్నతాధికారులను బ్లాక్ మెయిల్ చేయడం జరుగుతుందా?. పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో ఉన్న ఈ లాడ్జిలో ఏమి జరుగుతుందో స్థానిక పోలీసులు పసికట్ట లేకపోతున్నారా?. ఇల్లును భార్యా పిల్లలను వదిలేసి లాడ్జిలో ఉంటున్న ఈ నాయకులు. ఇటీవల కాలంలో కొన్ని వర్గాలకు చెందిన నాయకులు తమ వర్గం పేరుమీద, సంఘాల పేరు మీద నాయకులుగా చలామణి అవుతూ జిల్లా ఉన్నతాధికారుల పై అవినీతి ప్రకటనలు చేస్తూ, వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా?. పట్టణంలో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమవుతున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఈ విషయం పట్టనట్టే ఉంటుందా?. కింది స్థాయిలో ఉన్న తమ వర్గానికి న్యాయం చేసేది పోయి, తమ వర్గం ఉన్నతాధికారులను బదనాం చేస్తున్నారా?. "పాము తన పిల్లలను తానే తింటున్నట్టు"ఈ నాయకులు తమ వర్గానికి చెందిన వారిని తామే బ్లాక్ మెయిల్ చేస్తున్నారా?. ఒక వర్గానికి చెందిన ఈ నాయకులు ఈ లాడ్జిలో ఉంటూ అసలు వీళ్ళు ఏం చేస్తున్నట్టు?. స్థానిక పోలీసులు ఈ లాడ్జిపై నజర్ పెడితే వాస్తవాలు బయటికి వస్తాయని స్థానిక నాయకులు అనుకుంటున్నారు.

## ఈటెల రాజేందర్ ని కలిసిన తొర్రూరు బీజేపీ శ్రేణులు...



తొర్రూరు జనవరి 21 (నిజం చెప్పుతాం) మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు, మాజీమంత్రి,బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ ని ఈరోజు బీజేపీ తొర్రూరు శ్రేణులు శామీర్ పేట లోని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపించాలని, అత్యధిక స్థాయిలో బీజేపీ అభ్యర్థులను బరిలో నిలిపి వారి గెలుపు కోసం కృషి చేయాలని, అన్ని విధాలా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకుడు గిరికత్తుల వెంకన్న,బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, బీజేపీ తొర్రూరు రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి దేవరకొండ విష్ణు వర్ధన్ చారి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## ఎంఎస్ పి మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ గా వడ్లకొండ ప్రసాద్ మాదిగ నియామకం



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ 21 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ అధ్యక్షతన ఎంఎస్ పి, ఎంఆర్ పిఎస్ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ఎంఆర్ పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ లక్ష్య సాధనలో జాతీ అస్థిత్వం, హక్కులు, ఆత్మగౌరవం అంతిమంగా రాజ్యాధికారం దిశగా జాతీ కోసం వడ్లకొండ ప్రసాద్ మాదిగను మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్ఫ్) మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ గా నియమించి నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం వడ్లకొండ ప్రసాద్ మాట్లాడుతూ నాకు ఎంఎస్ఫ్ జిల్లా కన్వీనర్ గా సహకారం అందించిన ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుంపెల్లి అనిల్ మాదిగ, జినక స్వామి మాదిగ, ఇరుగు రవి మాదిగ, ఐనాల వెంకన్న మాదిగ, పోలెపాక ప్రవీణ్ మాదిగ, కంచనపల్లి దయాకర్ మాదిగ, కందిపాటి భిక్షపతి, సోమారపు లింగన్న తదితరులకు ప్రత్యేక కృతజ్ఞులు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలవాలి...

**- ఎరుకల మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ**



తొర్రూరు జనవరి 21 (నిజం చెప్పుతాం)ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం మాదిగలు నిర్వహించే పోరాటానికి ప్రతీ ఒక్కరు మద్దతు ప్రకటించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ మద్దతుగా మంగళవారం డివిజన్ కేంద్రంలో విశ్రాంతిభవనంలో తెలంగాణ ఎరుకల సంఘం మహిళా విభాగం సమావేశం జిల్లా అధ్యక్షురాలు మాదగాని అనూష అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ....వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నిర్వహించే పోరాటానికి అడ్డుపడే స్వార్థపరుల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా చేస్తున్న వర్గీకరణ పోరాటానికి తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్ నాయకత్వంలో పనిచేస్తున్న ఎరుకల మహిళా విభాగం మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు–వేల గొంతులు కార్యక్రమానికి భారీగా తరలిరావాలని కోరారు. ప్రజాస్వామిక పోరాటాలకు ఎరుకల సంఘం మద్దతు ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు. ఎరుకల సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాలు కలిసి రావాలని కోరారు. ఎరుకల మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నడిగడ్డ నాగమణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నడిగడ్డ బుచ్చమ్మ, నాయకురాలు యాకమ్మ, ప్రియ, గీత తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గారి త్యాగ ఫలితమే "భారత రాజ్యాంగం

**- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పూజించాలి గాలిపేల్లి కుమార్.**



ఇల్లంతకుంట జనవరి 21(నిజం చెపుతాం )అంబేద్కర్ అందరి వాడు కొందరి వాడు కాదు భారత రాజ్యాంగ నిర్మాణం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,ఎన్నో అటుపోటులను ఎదుర్కొని ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని మనకు అందించాడని అలాంటి అత్యుత్తమ రాజ్యాంగం భారతదేశంలో అమలు చేయబడ్డ రోజు జనవరి 26 కాబట్టి రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని విధిగా ఉంచాలని గాలిపేల్లి కుమార్ అన్నారు. చాలామంది. గణతంత్ర దినోత్సవ నిర్వాహకులు అంబేద్కర్ చిత్రపటాన్ని విస్మరిస్తున్నారని అలాంటి వారిపై పోలీసు అధికారులు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కుమార్ విజ్ఞప్తి చేశారు.

## కొత్త రేషన్ కార్డులకు ఇందిరమ్మ ఇండ్లకు మరో అవకాశం

**- పసునూరి వేణుగోపాల్( సాల్మన్ )**



వరంగల్ ప్రతినిధి జనవరి 21 నిజం చెప్పుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్) మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం 17వ డివిజన్ బోల్లికుంట గ్రామంలో రైతు వేదికలో జరగనున్న కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరవుతారన్నారు. మరియు ఇంతకుముందు రేషన్ కార్డులు గాని ఇందిరమ్మ ఇండ్లు గాని మిస్ అయిన లబ్ధిదారులు గాని మళ్లీ అప్లై చేసుకునే అవకాశం ఉంది కాబట్టి 17వ డివిజన్ కు చెందిన గ్రామాల లబ్ధిదారులు బుధవారం ఉదయం 10 గంటలకు బోల్లికుంట రైతు వేదికలో అప్లై చేసుకోగలరని యొక్క అవకాశాన్ని డివిజన్ ప్రజలు వినియోగించుకోవాలని 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ )అన్నారు

## రేవల్లిలో నిఘా నేత్రాల కోసం టీవీ వితరణ చేసిన పర్వతాలు, బాల్ రెడ్డి




రేవల్లి మండల రిపోర్టర్ 21 (నిజం చెపుతాం) రేవల్లి మండలంలోని పలు గ్రామాలలో సీసీ కెమెరాల అవగాహన గురించి ప్రజలకు ఒక సీసీ కెమెరా నిఘా వెయ్యి మంది పోలీసులతో సంబంధమని రేవల్లి మండల ఎస్సై రాము వివరించారు. ఇందులో భాగంగా దాతలు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు మరియు టి. బాల్ రెడ్డి, 43 అంగులాల ఆండ్రాయిడ్ స్మార్ట్ టీవీ రేవల్లి పోలీస్ స్టేషన్ లో వాడల పర్వతాలు మరియు బాల్ రెడ్డి, రేవల్లి మండల ఎస్ఐ రాము కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాడల పర్వతాలు బాల్ రెడ్డి, ప్రదీప్ కుమార్, సుధాకర్ యాదవ్, కూర చందు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు క్రీడా సామాగ్రి పంపిణీ




ఇల్లంతకుంట జనవరి 21(నిజం చేపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారంలొ గ్రీన్ కో ఫౌండేషన్ పెద్ద లింగాపూర్ వారు విద్యార్థుల శారీరక మానసిక ఉల్లాసం కొరకు విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పాఠశాల భద్రత కొరకు సీసీ కెమెరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి కి గ్రీన్కో ఫౌండేషన్ ప్రతినిధులు గణేష్, సాంబా రెడ్డి, అజిత్, సంజీవరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి శ్రీను, దావీదు,శ్రీనివాస్,సురేష్, సంజీవ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్పునూర్ గ్రామంలో రేపు గ్రామసభ: పంచాయతీ కార్యదర్శి రమేష్



రేవల్లి మండల రిపోర్టర్ 21 (నిజం చెపుతాం) రేవల్లి మండలం తల్పునూరు గ్రామంలో రేషన్ కార్డులు 164 మంది లబ్ధిదారుల పేర్లు రావడం జరిగింది. కావున ఇట్టి విషయంపై గ్రామ ప్రత్యేక అధికారిని, రేవల్లి మండల ఎమ్మార్వో లక్ష్మీదేవి అధ్యక్షతన తేదీ 22 - 01- 2025 రోజున గ్రామంలో గల రైతు వేదిక దగ్గర గ్రామసభ నిర్వహించడం జరుగుతుంది. గ్రామ ప్రజలు సభలో పాల్గొని విజయవంతం చేయాలని తల్పునూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ తెలియజేశారు.

# బడి బయటి పిల్లలను బడిలో చేర్పించిన మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్



గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 21 మంగళవారం (నిజం చెబుతాం) విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ గోపాల్పేట మండలంలోని రామన్ పాడు సంపు దగ్గరలో వున్న ఇటుకల బట్టి దగ్గర బడి బయట పిల్లల్ని గుర్తించడం జరిగింది. వారు ఒరిస్సాకు చెందినవారుగా గుర్తించడమైనది. వారిని జిల్లా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి కావలసిన భాషలో పుస్తకాలు ఇప్పించడం ఇతర ఏర్పాట్లు కల్పించడం చేస్తామని మండల విద్యాధికారి కే శ్రీనివాస్ గౌడ్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి జి చంద్రశేఖర్ పాల్గొన్నారు. అలాగే నర్సింగాయ పల్లి లో 5వ తరగతి చదివి డ్రాప్ అవుట్ అయిన హేమలత మరియు రెండవ తరగతి చదివి డ్రాప్ అవుట్ అయిన గణేష్ అనే బడి బయట పిల్లల్ని గుర్తించి వారిని వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు పంపే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చి ఒప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి జి చంద్రశేఖర్ తో పాటుగా నర్సింగయ్య పల్లి ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ బ్రోకర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 21 (నిజం చెబుతాం)పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలా నగర్లో పేదలని ఇబ్బంది పెడుతున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ ఈటల రాజేందర్ బాధితులు కంప్లైంట్ ఇచ్చిన పోలీసులు పట్టించు కోకపోవడం నేను ఇక్కడ ఉండగానే గుండాలు బెదిరింపులకు దిగారు, ఎంపీ కి చెప్తారా మీ సంగతి చెప్తాం అని బెదిరించారు తెలంగాణ పోలీస్ అంటే గౌరవం ఉండేది, మీరు ఎవరికి మద్దతు తెలుపుతున్నట్టు ప్రజలకు మీరు రక్షణ కల్పించకపోతే మా చేతుల్లోకి తీసుకొని ఇక్కడ ఉన్న గుండాలను పారద్రోలుతాం అని ఈటల అన్నారు, హైదరాబాద్ చుట్టుపక్కల పేదల ఖాళీ స్థలాలను రియల్ ఎస్టేట్ బ్రోకర్లు పోలీసులు, రెవెన్యూ అధికారుల అండదండలతో దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జాలు చేస్తున్నారు. పేదలపై దౌర్జన్యం చేస్తున్నారు. అరుంధతి నగర్ బాలాజీ నగర్ జవహర్ నగర్ లో ఇలానే చేస్తే నేనే స్వయంగా వెళ్లి వచ్చాను. 40 గజాలు 60 గజాలు ఇల్లు కట్టుకుంటున్న పేదలు.అధికారుల వచ్చి కూలగొట్టి పోతున్నారు.దీనిపై రెవెన్యూ మంత్రి, కలెక్టర్, సిపితో మాట్లాడాను. నేను ఆరు నెలలు అవుతుంది ఎంపీ అయ్యి.. రోజు పేదల కన్నీళ్లు చూస్తున్నారు. ఈ కాలనీలో నివాసముంటున్న వారిని కొంతమంది కబ్జా దారులు గుండాలను పెట్టీ తాగిపించి తినిపించి బెదిరిస్తున్నారు. పేదలు ఇల్లు కట్టుకుంటే గుండాలు వచ్చి కూలగొడుతున్నారు. అధికారులు, పోలీసులు వారికి మద్దతు తెలుపుతున్నారు. కంచే చేను మేసినట్టు ఉంది..

# ప్రభుత్వ డీగ్రీ కళాశాల విద్యార్థులకు మధుర చారిటబుల్ ట్రస్ట్ అండ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 21 (నిజం చెబుతాం)మంగళవారం మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ డివిజన్ లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ డిగ్రీ విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.ఉప్పల్ డివిజన్లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %డ% చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి గారు డిగ్రీ కళాశాలలో 37 కంప్యూటర్లు మరియు ఎల్ఈడి స్క్రీన్స్, వైట్ బోర్డ్స్, నోటీస్ బోర్డ్స్, కంప్యూటర్ చేర్స్, కబోర్డ్స్ సిట్టింగ్ చైర్స్, టేబుల్స్ అందజేశారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా విద్యార్థిని విద్యార్థులకు మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్ని రకాల సేవలను అందజేస్తున్నారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారుప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి..

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 21 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ రావుల హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిధర్ రావుల మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ యొక్క వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకొని సమాజంలో అత్యున్నతమైన పౌరులుగా తయారీ కావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి మరియు చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ వర్క్ షాప్ ద్వారా ఆర్థికపరమైన అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మనీ మేనేజ్మెంట్ గురించి కూడా తెలియజేశారు.ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపిఎంఎస్, భాష నాయక్ , అరుణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ ఎల్ డి ఎం సాయి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏటీఎం ని ఎలా వినియోగించుకోవాలి మరియు ఉద్గం పోర్టల్ గురించి కూడా తెలియజేశారు.. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ శశికళ మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా పి ఎం ఎస్ బి వై, జె జె బి వై,మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు.చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివుడు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభ రసభస..

**- ఉన్నోడికే ఇందిరమ్మ ఇల్లా..? లిపేదోడి ఇంటి కల నెరవేదెప్పుడో..?**

**- ఈ తప్ప ఎవరిది.. అధికారుల నిర్లక్ష్యమా ప్రభుత్వ వైఫల్యమా..**






చర్ల జనవరి 21( నిజం న్యూస్ )తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన గ్రామసభ గొమ్ముగూడెం పంచాయతీలో మంగళవారం వ్యవసాయ శాఖ ఏడిఏ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఆతీయ భరోసా. రైతు భరోసా. రేషన్ కార్డు. ఇందిరమ్మ ఇండ్లు. గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో ప్రభుత్వం ఆయా పథకాలకు మంజూరైన లబ్ధిదారుల పేర్ల జాబితాను పంచాయతీ కార్యదర్శి బి. శోభన్ బాబు చదివి వినిపించారు. దీంతో నిరుపేదలు బగ్గుమన్నారు ఉన్నోడికి ఇందిరమ్మ ఇల్లా.. ఇందిరమ్మ ఇల్లు గతంలో వచ్చిన వారికి. మళ్లీ ఇల్లు మంజు రా. అంటూ.మండిపడ్డారు. ఈ తప్ప ఎవరిది సర్వే చేసిన అధికారుల నిర్లక్ష్యమా ప్రభుత్వ వైఫల్యమా ప్రభుత్వాలు మారినా పేదల తల రాతలు మారవా అంటూ అధికారులను ప్రశ్నించారు. పేదోడి సొంత ఇంటికల నెరవేరేది ఎప్పుడు అంటూ అధికారులను నిలదీశారు. గ్రామాల్లో సర్వే నిర్వహించి పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు లేని వారికి. ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దినసరపు బాస్క రెడ్డీ మహిళలు. యువకులు. అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సర్వేలో తప్పులు తడకలు ఉన్నవి వాస్తవమే నని తప్పులు తడకలు సరిచేసి పథకాలు వర్తించేలా చేస్తామని ఈ కార్యక్రమంలో. పంచాయతీ స్పెషల్ అధికారిని సిడిపిఓ చైతన్య. మండల వ్యవసాయ శాఖ అధికారిని లావణ్య. ఆర్ ఐ వరలక్ష్మి. గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో 49 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ఎమ్మెల్యే బండారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 21 ( నిజం చెబుతాం)ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిలకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిల్కానగర్ డివిజన్లోని సుమారు 49 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు39 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బ్యాంక్ కాలనీ మొదటి అంతస్తు సంక్షేమ సంగం భవన నిర్మాణ శంకుస్థాపన, నార్త్ కళ్యాణపురి పార్కులో 10 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని బ్యాంక్ కాలనీలోని సంక్షేమ సంగం మొదటి అంతస్తు భవనాన్ని నిర్మిస్తామని గతంలో ఇచ్చిన మాట ప్రకారం గా మంగళవారం మొదటి అంతస్తు ప్రారంభోత్సవం చేసుకున్నామని తెలిపారు, అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రజాసంక్షేమం కోసం అనునిత్యం పాటుపడుతూ ముందుకు సాగుతున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో బస్తీలో సంక్షేమ సంఘాల బలోపేతం ఎంతో అవసరమని ఈ సంక్షేమ సంఘాల ద్వారానే కాలనీలు అభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో ఉంటుందని కొనియాడారు అదేవిధంగా తమ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని మా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఇలా పనుల ద్వారా రుణం తీర్చుకుంటున్నామని తెలిపారు, చిల్కానగర్ డివిజన్లో సుమారు 80 కోట్ల నిధులతో ఇప్పటివరకు అభివృద్ధి జరిగిందని చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ ముఖ్యంగా ఈ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న మా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళా నాయకురాలు, మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు..



నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 21 ( నిజం న్యూస్)ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మానసికంగా, ఆర్థికంగా, శారీరకంగా కృంగదీస్తుంది.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకురోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో మంగళవారం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు నరేష్, రాజు మాట్లాడుతూఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మానసికంగా, ఆర్థికంగా, శారీరకంగా కృంగదీస్తుం దన్నారు.ట్రాఫిక్ నియమాలు కేవలం వాహనదారులకే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడికి అవసరమని సూచించారు. ట్రాఫిక్ నియమాలు వాహనదారులకే పరిమితం అన్నది అపోహ మాత్రమే అని, తల్లిదండ్రులు, పిల్లలు, పెద్దలు అందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు అన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు కారులో సీటు బెల్ట్లు ధరించాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ లో మాట్లాడరాదని, విద్యార్థులు సైకిల్ నడిపేటప్పుడు, స్కూల్కి, మార్కెట్ కి వెళ్ళేటప్పుడు, నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులె కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతతోనే రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అన్నారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించ వచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు నరేష్, రాజు, ఆంజనేయులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సప్లైలో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 21 (నిజం చెబుతాం)1.11 కేవీ హెచ్ఎంటి ఫీడర్ నుండి అయ్యే విద్యుత్తు ఉదయము 11:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు హెచ్ఎంటి నగర్ వీధి నం 2 నుండి 12, బాపూజీనగర్, సరస్వతి కాలనీ, సాయిదుర్గ. 33/11 కేవీ ఎన్ జి ఆర్ ఐ ఎస్ ఎస్ కాంప్లెక్స్, హైకోర్టు కాలనీ లో అంతరాయం 2. 11కేవీ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ పెదచెరువు ఫీడర్, విద్యుత్తు అంతరాయం.11:30 గంటల నుండి 12:30 గంటల వరకు 33/11కేవీ యన్ జి ఆర్ ఐ సబ్ స్టేషన్ నుండి వెలువడే యచ్చ ఏం డబ్ల్యు ఎస్ ఎస్ బి సర్వీస్ మొదలైనవి ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఉంటుందని ఎం నిఖిల్ అసిస్టెంట్ ఇంజనీర్ టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ ఉప్పల్ విభాగం. తెలియజేశారు

# అర్హులందరికీ ఇళ్లు రేషన్ కార్డులు

### - ఏఐపిసి మెంబర్ మొహమ్మద్ బషీరుద్దీన్




శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ హఫీజ్పేట్ మంగళవారం జనవరి 21( నిజం చెపుతాం న్యూస్ ) గ్రామసభ ద్వారా గతంలో ఇచ్చిన దరఖాస్తుల పరిశీలన కొత్త అప్లికేషన్లు తీసుకోవడం జరుగుతుందని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మహమ్మద్ బషీరుద్దీన్ తెలిపారు.. ఇందులో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు నేటి నుంచి ప్రజా ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించనుంది రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే అర్హుల జాబితా ఆయా గ్రామాలకు చేరింది తమ పేర్లు రాలేదని కొందరు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో వారికి అవకాశం ఇవ్వాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది అలాంటి వారి నుంచి గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించింది నేటి నుంచి 24 వ తేదీ వరకు గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రభుత్వం తెలిపింది గ్రామ సభల్లో అప్లికేషన్లు పరిశీలించి అర్హులు అయితే రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అధికారులు వెల్లడించారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహమ్మద్ బషీరుద్దీన్ కోరారు ఈ కార్యక్రమంలో షేక్ చాంద్ పాషా, సయ్యద్ ఇంతియాజ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిని మర్యాదపూర్వం కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ బషీరుద్దీన్



శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ ఖానామెట్ మంగళవారం జనవరి 21( నిజం చెపుతాం న్యూస్ ) ఈరోజు ఖానా మెట్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో శేర్లింగంపల్లి ఇన్చార్జ్ గౌరవనీయులు జగదీశ్వర్ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలిసి నా ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మొహమ్మద్ బషీరుద్దీన్ శాలువాతో సత్కరించి పండుగ శు భాకాంక్షలు తెలిపారు అనంతరం జగదీశ్వర్ గౌడ్ కి చిత్రపటాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో షేక్ చాంద్ పాషా పాల్గొన్నారు

# ఎఐటియుసి 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



మాడ్గుల జనవరి 21 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎఐటియుసి కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బద్యా నాయక్ ఆధ్వర్యంలో 2025 సంవత్సర క్యాలెండర్ ను గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి నరసింహారెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సూదిని రంగారెడ్డి తో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించే సీనియర్ అసిస్టెంట్ మాధవి,జూనియర్ అసిస్టెంట్ వెంకట శేషరావు, పంచాయతీ కార్యదర్శి ఎండి వాజీద్ చేతుల మీదుగా 2025 సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం ఆవిష్కరించిట్టు గ్రామ పంచాయతీల కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుడు షరీన్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల గ్రామ పంచాయతీల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అజీమొద్దీన్ వీరితోపాటు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నిజాం చెపుతాం రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, జనవరీ 21 ( నిజం చెపుతాం ) : - నిజం చెపుతాం రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర పార్టీ నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ శాలువాను కప్పి పూల గుచ్చం ఇచ్చి,కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, శ్రీకాంత్ యాదవ్, రవి కుమార్, మల్లేష్ గౌడ్, గడ్డం శ్రీను, రాజు, సాయి నందన,శ్రీశైలం, నవీన్ గౌడ్, చింతకింది సత్యనారాయణ గౌడ్, కొండకల శ్రీనివాస్ గౌడ్, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియ....

**- అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయి.**
**- ఎమ్మెల్యే. చిట్టెం పర్ణిక రెడ్డి.**
**- ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతర ప్రక్రియ.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 21 ( నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుంచి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులందరికీ వర్తిస్తాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని, ఇదో నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్నికా రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏడో వార్డు అశోక్ నగర్ లో ప్రజా ప్రభుత్వ ప్రజాపాలన వార్డు సభను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మందుగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా అమలు చేసే నాలుగు పథకాల కోసం తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయ్యాలలో పేపర్, డెస్క్ వర్క్ పూర్తి చేసి వార్డు, గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2024 సంవత్సరంలో నిర్వహించిన వార్డు / గ్రామ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని, ఆయా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించడం జరిగిందని ఈ 26 నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కొత్త పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తు చేయని వారు మున్సిపల్ వార్డులు/ గ్రామాలలో నాలుగు రోజులపాటు నిర్వహించే వార్డు/ గ్రామ సభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని ఆమె తెలిపారు. సొంత స్థలాలు ఉన్న వారితోపాటు, స్థలాలు లేని వారినీ సర్వే చేసి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా ఫోటోలు తీసుకున్న తర్వాత పరిశీలించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు వర్తిస్తుందని, భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయాన్ని భూభారతి రికార్డుల ప్రకారం ఇస్తారన్నారు. పాత దరఖాస్తులను కూడా ఎమ్మెల్యే కు అందజేయవచ్చని, ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. 7 వ వార్డు పరిధిలో పార్కు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ సునీత ను కలెక్టర్ ఆదేశించారు. వార్డు కౌన్సిలర్ సలీం కోరినట్టు పార్కులో మహిళలకు సందర్శన వేళలను ప్రత్యేకంగా కేటాయించాలని కలెక్టర్ సూచించారు. సభలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ.. ఏడో వార్డు అంటే తనకు ప్రేమ ఎక్కువ అని, ఈ వార్డు ప్రజలు కూడా తన పట్ల అంతే ప్రేమ చూపారన్నారు. జాబితాలో పేరు లేకపోయినా ప్రజా పాలన కౌంటర్లలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, ఇదో నిరంతర ప్రక్రియ అన్నారామె. ఐదేళ్లలో అందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వబడతాయన్నారు. కొన్నేళ్ళ నుంచి కుటుంబాల సంఖ్య పెరిగినా.. కొత్త కార్డులు గత ప్రభుత్వాలు ఇవ్వలేదని, అలాంటి వారందరూ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. వార్డు సభలంటే సాధారణంగా పట్టణ ప్రాంతాలలో ఎక్కువ జనం రారని, కానీ ఏడో వార్డు ప్రజలు సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. వార్డులో లబ్ధిదారులు చాలా మంది ఉన్నారనీ, ఎక్కువగా రేషన్ కార్డులు, ఇళ్ల కోసమే దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. చివరగా వార్డ్ కౌన్సిలర్ సలీం కాలనీలో గల ఎల్.ఐ.జీ క్వార్టర్లలో ఎన్నో ఏళ్లుగా ఉన్నవాళ్లకు పట్టాలు ఇవ్వాలని, వార్డులో సొంత అంగన్వాడి భవనాన్ని నిర్మించాలని కలెక్టర్, ఎమ్మెల్యే ను కోరారు. అంతకు ముందు ఆ వార్డు కమ్యూనిటీ హాల్ కు అవసమైన ఫర్నిచర్ కోసం ఎమ్మెల్యే తన సొంత నిధులను కేటాయించగా ఆ నిధులతో కొనుగోలు చేసిన ఫర్నిచర్ ను, కమ్యూనిటీ హాల్ ను కౌన్సిలర్ సలీమ్ తో కలిసి వారు పరిశీలించారు.

**అర్హులైన అందరికీ పథకాలు అందుతాయి....**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. పట్టణంలోని ఐదో వార్డు కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన వార్డు సభకు హాజరై మాట్లాడారు. వార్డులో ఇండ్లు ,రేషన్ కార్డుల దరఖాస్తులే ఎక్కువ ఉన్నాయని, ఎవరికైనా తమ గ్రామాలలో భూములు ఉంటే రైతు భరోసా కూడా వర్తిస్తుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంతకుముందు అమలు చేసిన ఉచిత కరెంట్, సబ్సిడీ గ్యాస్ పథకాలు అందరికీ వర్తించాయని, కానీ కొంతమందికి అందలేదని, వారు దరఖాస్తు చేసుకునే సమయంలో చేసిన చిన్న చిన్న పొరపాట్ల వల్ల ఆ పథకాలు అందకపోయి ఉండవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఎప్పుడో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో జారీ చేసిన రేషన్ కార్డులే తప్పా, మళ్లీ ఏ ప్రభుత్వాలు ఇవ్వలేదని, ప్రస్తుతం తమ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్డులు ఇస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, పాత కార్డులలో మిగిలిపోయిన కుటుంబ సభ్యుల పేర్లను కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని ఆమె తెలిపారు. మొన్నటి వరకు తాను పరీక్షలు రాశానని, మళ్ళీ వచ్చే నెల 4 న కూడా మరో పరీక్ష ఉందని, ఆ పరీక్ష రాసిన తర్వాత ఇక్కడే ఉంటానని వార్డు వాసులకు హామీ ఇచ్చారు. తాను పరీక్షలలో పాస్ కావాలని మీరంతా దేవుణ్ణి మొక్కాలని, లేదంటే తాను పరీక్షలు రాయాల్సి వస్తుందని ఎమ్మెల్యే చెప్పడంతో సభలో నవ్వులు విరిశాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మున్సిపల్ కమిషనర్ సునీత, వాడు కౌన్సిలర్ సలీం ఆయా వార్డుల ఆఫీసర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏకశిలా నగర్ ఘటనపై సమగ్ర సమాచారంతో ప్రెస్ మీట్ నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్...





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 21 ( నిజం చెబుతాం )పోచారం మున్సిపాలిటీ పరిధిలో కొర్రెముల గ్రామంలో 1985 లో 149 ఎకరాలు భూమిని లేఅవుట్ చేసి 2076 మందికి అమ్మారు.కొన్న వారిలో మెజారిటీ వారు చిన్న ప్రభుత్వ ఉద్యోగులు.వారంతా బ్యాంకు లోన్ పెట్టి కొన్నారు. ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి.. 2006లో దొంగ డాక్యుమెంట్ సృష్టించి గ్రామపంచాయతీలో ఉన్న చిన్న ఉద్యోగులను పట్టుకొని వ్యవసాయ భూమిగా కన్వర్ట్ చేసుకున్నారు.ప్లాట్లు కొన్నవారు కోర్టుకు వెళితే కోర్టు వీడు దొంగ అని ప్లాట్లు కొన్న వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది . 2011లో మరోసారి ఇలాంటి ప్రయత్నమే జరిగింది. మరోసారి కూడా ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారికి మొట్టికాయలు పడ్డాయి. అయినా వదిలిపెట్టకుండా కొద్దిమంది అధికారుల అండదండలతో.. డిపిఓ ను మేనేజ్ చేసి వ్యవసాయ భూమిగా మార్చే ప్రయత్నం చేశారు. మళ్ళీ కోర్టుకు వెళ్తే కోర్టు మళ్ళీ కొట్టి వేసింది..ధరణి వచ్చిన తర్వాత కలెక్టర్ అమాయ్ కుమార్ ని పట్టుకొని 9 ఎకరాల భూమిని రాయించుకున్నారు. దానితో పాటు పక్కన ఉన్న ప్లాట్లను కూడా దౌర్జన్యంగా కొన్నారు. 2076 ప్లాట్లలో 206 తీసుకున్నారు. ఏకశిలా నగర్ లో 700 ఇల్లు ఉన్నాయి. మిగిలిన వారు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ కి వెళ్తే అనుమతి ఇవ్వడం లేదు. మున్సిపాలిటీ ఎల్ ఆర్ ఎస్ ఇవ్వడం లేదు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ స్థానిక నాయకులను పట్టుకొని వందమంది గుండాలను, 10 కుక్కలను పెట్టి మరి ఈ ఏకశిలా నగర్ వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆడవాళ్లను ఇష్టమొచ్చినట్లు తిడుతున్నారు, దౌర్జన్యం చేస్తున్నారు. గుండాలు ఎంత బెదిరించినా సంయమనం పాటించి పోలీస్ స్టేషన్ కి వెళ్లి బాధితులు కేసులు పెడుతున్నారు. పోచారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సీఐ వాళ్లకే సపోర్ట్ చేస్తున్నారు. వారి ఎంగిలి మెతుకులకు ఆశపడి కబ్జాదారును పక్షం వహిస్తున్నారు తప్ప పేదల పక్షాన ఆలోచన చేయలేదు. నిన్న నా దగ్గరికి బాధితులందరూ వచ్చి వారిని పెడుతున్న ఇబ్బందులను మొరపెట్టుకున్నారు. నేను వెంటనే సిపి కి ఫోన్ చేసి పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని చెప్పాను. కలెక్టర్ కి ఫోన్ చేసి రోజు ఏదో ఒక కబ్జా మీద ఫోన్ చేయాల్సి వస్తుంది. మీరేం చేస్తున్నట్టు అని అడిగాను. నేనే స్వయంగా మంగళవారం ఏకశిలా నగర్ కు వస్తా అని చెప్పా రాత్రిపూట వాళ్ల గుండాలు ఎంపీ వచ్చి ఏం పీకుతాడు అని చెప్పి మహిళలను బెదిరించారు. టెంట్ వెయ్యొద్దు కుర్చీలు వేయొద్దు మీటింగ్ పెట్టొద్దు అని హుకుం జారీ చేశారంట. రియల్ ఎస్టేట్ బ్రోకర్ పెట్టిన గుండాలు రాత్రి పోలీసు వాళ్లకు ఫోన్ చేస్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారు. పొద్దున్నే వచ్చాను వీళ్ళతో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నాను.అందులో ఒక చిరు ఉద్యోగి.. 40 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకున్నాను ఈ గుండాలు కూలగొట్టారని నా ఇల్లు చూడమని కోరితే.. అటు వెళ్ళాను. 20 మంది గుండాలు బీరు సీసాలు పెట్టి తాగుతూ ఏం చేస్తారు రా అన్నట్టు చూస్తున్నారు.. రెండు నెలలుగా మా మీద దుర్మార్గాలు చేస్తున్నారు వీరే అని చూపించగానే.. వారి దగ్గరికి వెళ్ళాను. పోలీసు ధర్మాన్ని కాపాడటంలో విఫలమైనప్పుడు..రెవెన్యూ అధికారులు విఫలమైనప్పుడు..ప్రజల ఓట్లతో గెలిచిన బిడ్డగా..ధర్మాన్ని కాపాడటానికి..వాళ్లకు అండగా ఉండడానికి వానికి పనిష్మెంట్ ఇచ్చాను. నేను దీనిని తప్పుగా భావించడం లేదు. ప్రజల పక్షాన నిజమైన నిలబడ్డాను అనుకుంటున్నాను. పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రజల ఆస్తులను, ప్రజలను కాపాడటంలో విఫలమైనప్పుడు ప్రజలే తిరగబడతారు. మీరు సిగ్గుపడాలి. ఇంతమంది ఇన్ని రోజులుగా దరఖాస్తులు ఇచ్చినా,కోర్టు తీర్పులు ఉన్నా.. న్యాయం వీరి పక్కన ఉన్నా కూడా న్యాయం కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు అధర్మానికి కొమ్ము కాయడం సిగ్గుచేటు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. నా 25 సంవత్సరాల జీవితంలో ఎవరిమీద చేయెత్తలేదు.బూతులు తిట్టలేదు. కానీ ఇక్కడి పరిస్థితి చూసిముఖ్యమంత్రి మిమ్మల్ని అడుగుతున్న మీ నాయకుల అండదండలతో ఇదంతా జరుగుతుందని ప్రచారం జరుగుతుంది. నిజంగా నీకు ప్రజల మీద ప్రేమ ఉంటే, వారిని రక్షించాలి అనుకుంటే సంపూర్ణమైన ఎంక్వయిరీ చేసి ఎవరి జాగాలని వారికి ఇప్పించే ప్రయత్నం చేయాలి. దీనిలో ఇన్వాల్వ్ అయిన వారి మీద అధికారుల మీద చర్యలు తీసుకోవాలి.వారికి అండగా ఉన్న నాయకులను హెచ్చరించాలి. ఏకశిలా నగర్ మాత్రమే కాదు బాలాజీ నగర్ జవహర్ నగర్ అరుంధతి నగర్.. ఆరు నెలలుగా పేదలు కన్నీళ్లకు పరిష్కారంకోసం తిరుగుతున్నాను. ఇదే నా పని అయ్యింది. ఇవన్నీ చూసిన తర్వాత ఇంత దౌర్జన్యమా ఇంత దుర్మార్గమా అనిపిస్తుంది.ఇదే గ్రామాల్లో జరిగితే తోలు తీస్తారు. ఇక్కడ బయటి నుంచి వాళ్లు బ్రతుకుతున్నారు ఐక్యత ఉండదు భయపడే వాళ్ళు అని వారి భయాన్ని ఆసరా చేసుకుని ఇంత దౌర్జన్యం చేస్తున్నారు బాధితులు దరఖాస్తు ఇచ్చినా స్పందించిన వారిపై చర్యలు తీసుకోవాలి.మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేస్తాను. ఈ సమస్య పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, నవీన్ మిట్టల్ కలెక్టర్ మేడ్చల్ కి, రాచకొండ కమిషనర్ కు పంపిస్తా.40 సంవత్సరాలుగా కోర్టు తీర్పు ఉన్నా కూడా ఆ భూములను అనుభవించకుండా బాధపడుతున్న వారి పక్షాన నేను నిలబడతా.ఏ మాత్రం సోయు ఉన్నా.. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉన్నా..ప్రజల పట్ల ప్రేమ ఉన్నా.. వెంటనే స్పందించి ప్రజల ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాను.

# బోడుప్పల్ 5వ డివిజన్లో ప్రజాపాలన సమావేశం..

**- అర్హులందరూ ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 21 ( నిజం చెబుతాం ) తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ ఐఐసిటి కమ్యూనిటీ హాల్లో స్థానిక కార్పొరేటర్ సింగరెడ్డి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన వార్డు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మున్సిపల్ అధికారులు పాల్గొని అర్హులైన వారి నుండి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు కోసం మున్సిపల్ కార్యాలయంలో గాని,మీసేవ కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విశ్వ%శీ%గుప్త సింగిరెడ్డి రాజు రెడ్డి,పబ్బు సత్యనారాయణ పూర్ణిమ డివిజన్ నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు





# కొందుర్గు మండల ఆగిరాల గ్రామంలో ఛాంపియన్ ట్రోఫీ సీసన్-2 క్రికెట్ టోర్నమెంట్

### - క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 21 క్రీడాకారులు క్రీడలను తమ దినచర్యలో ఒక భాగంగా చేసుకుంటే క్రీడాకారుల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గు మండలం ఆగిరాల గ్రామంలో జరుగుతున్న ఛాంపియన్ ట్రోఫీ సీసన్–2 క్రికెట్ టోర్నమెంట్ కు హాజరయ్యి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరము ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో పట్టు సాధించడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రారంభోత్సవ సందర్భంగా తెలుపుతూ మనిషి సాధించాలనుకుంటే కానిదేది లేదన్నట్లు క్రీడాకారులుగా క్రీడలపై ఇష్టం పెంచుకొని ఆడితే గ్రామస్థాయి నుండి జిల్లా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి రాణించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలపై మక్కువ పెంచుకుంటున్న క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, క్రీడాకారులు క్రీడలో తమ అత్యద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ , కొందుర్గు జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ, కొందుర్గు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కొందుర్గు మాజీ ఎంపిపి తనయుడు పోతురాజు గోపాల్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాదేవ్పూర్ రవిందర్ రెడ్డి, పర్వత పూర్ మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి, ఆగిరాల మాజీ సర్పంచ్ భీమయ్య, ఎంకిర్ యాల్ మాజీ సర్పంచ్ గోవింద్, తంగేలపల్లి మాజీ సర్పంచ్ బాల్ రాజు, చెరుకుపల్లి మాజీ సర్పంచ్ ప్రేమ్, మాదేవ్ పూర్ మాజీ సర్పంచ్ రాం చెంద్రయ్య, గంగన్నగూడ మాజీ సర్పంచ్ శేఖర్, చిన్న ఎల్కిచర్ల మాజీ సర్పంచ్ శేఖర్, అయోధ్యపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, జిల్లెడ్ చౌదరి గూడ మండలం సర్పంచ్ ల సంఘం ప్రెసిడెంట్ బాబురావు, బిఆర్ఎస్ నాయకులు బాల్ రాజు,



లింగం గౌడ్, ఖలాం, తెలంగాణ రమేష్, మహేష్ యాదవ్, గౌడుగు సత్యం, సారా శివయ్య, అనంతయ్య, శేఖర్ గౌడ్, ప్రవీణ్ చెంద్రయ్య, పెరుమల్ రెడ్డి , రాజు, దినేష్ సాగర్, గుట్ట రాజు, సుదీర్, మధు ఆర్గ నైసర్లు, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాపు నగర్ లో పర్యటించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: జనవరి 21( నిజం చెపుతాం)ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో మరియు సంబంధిత కాంట్రాక్టర్ శ్రవణ్ సాగర్ తో కలిసి నూతనంగా వేయనున్న రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంబర్ పెట్ డివిజన్ లో ఇప్పటికే ప్రజల అవసరాల మేరకు అనేకచోట్ల నూతన రహదారులని నిర్మించడం జరిగిందని,ఇక ముందు కూడా అభివృద్ధి పనులను కొనసాగిస్తామని,బాపునగర్ లో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి తెలియజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాకీ బాబు,జాకీర్,వేణు ముదిరాజ్,స్థానిక బస్తీ ప్రజలు,రాములు గంగపుత్ర, శ్రీశైలం,యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ జనవరి21 నిజం చెపుతాం న్యూస్ధనుర్మాసం సందర్భంగా మన బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును 21–01–2025 మంగళవారం సమయము ఉదయం 9–00 గంటలకు జరిగినది,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు:– గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత, వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావులిఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఆర్కపల్లి పంచాయతీ కార్యదర్శి నిర్వాహకంతో మనస్థాపానికి గురైన ముకు రోజు కృష్ణమాచారి..




మాడ్గుల జనవరి 21 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రాజు నిర్వాహకంతో గత సంవత్సరం క్రితం నుండి మనస్థాపానికి గురవుతున్నట్టు బాధితుడు ముకు రోజు కృష్ణమాచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాడ్గుల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడుతు అదే గ్రామానికి చెందిన బండ మంగమ్మ భర్త బీరయ్య వద్ద గ్రామ కంఠంలోని సర్వే నెంబర్ 413లొ 225 చదరపు గజాల ఇంటిని 6 లక్షల 80 వేలకు గ్రామానికి చెందిన ముకురోజు కృష్ణమాచారి 06.04.2022 న కొనుగోలు చేసి గ్రామపంచాయతీలో నమోదు చేసుకొని కొనుగోలు చేసిన ఇంటిలోనే నివాసం ఉంటున్నట్టు ఆయన చెప్పారు. కార్యదర్శి సత్యనారాయణ రాజు విదులపట్ల నిర్లక్ష్యం వహించి అదే ఇంటిని మరల బండ మంగమ్మ పేరు మీద 22.09.2023 న ఇంటి పన్ను చెల్లించుకుని మా ఇద్దరి మధ్యన వివాదానికి తెరలేపినట్లు ఆయన ఆరోపించారు. ఈ విషయంపై కృష్ణమాచారి అన్ని ఆధారాలతో ఆమనగల్ కోర్టును ఆశ్రయించగా ఆయనకు అనుకూలంగా ఆమనగల్ కోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. కార్యదర్శి సత్యనారాయణ రాజు తప్పిదాలకు పాల్పడి గత రెండు సంవత్సరాల నుండి నన్ను ఇబ్బందులకు గురిచేసిన కార్యదర్శి పై జిల్లా ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ కార్యదర్శి పై కోర్టులో పరువు నష్టం దావా వేసినట్టు ఆయన చెప్పారు.

## క్యాట్ ఒలంపియాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



హుజూర్ నగర్ జనవరి 21 నిజం చెపుతాం న్యూస్ పట్టణానికి చెందిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్ ) లో అత్యుత్తమ ప్రదర్శన చేసి క్యాష్ ప్రైస్ పొందారని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. పాఠశాలలో క్యాట్ లో ప్రతి ప్రసాదించిన విద్యార్థులను మంగళవారం అభినందించి మాట్లాడారు. జాతీయస్థాయిలో డిసెంబర్లో జరిగిన క్యాట్ ఒలంపియాడ్ లో 76 మంది విద్యార్థులు హాజరు కాక 42 మంది తెలిపారు. వీరిలో ఒకరికి 2000 క్యాష్ అవార్డు మరో నలుగురికి వెయ్యి రూపాయల క్యాష్ అవార్డు సాధించారు. మిగతా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. విద్యార్థులకు కింది తరగతుల నుంచి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాలకొండయ్య, బత్తిని శ్రీనివాస్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం





### - కలెక్టర్ తేజస్ నందు లాల్ పహార్

హుజూర్ నగర్ జనవరి 21 నిజం చెపుతాం న్యాస్జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో, ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలిఅర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలువేపాలసింగారం ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ మండలం వేపాలసింగారం గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ శ్రీనివాసులు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.రైతు భరోసావ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపాలసింగారం గ్రామం లో సాగు చేయని భూములని 15:12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రజపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో నమోదు అయి ఉండి 2023–24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని ఈ గ్రామం లో 93 మందిని గుర్తించటం జరిగిందని కలెక్టర్ తెలిపారునూతన రేషన్ కార్డులురేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 దరఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందని ఈ గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల జాబితా ను వివరించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇల్లులు ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తు లు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారుప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా,ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారునేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 163 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 59 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 147 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమం లో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మౌనిక, ఏ పి ఓ శైలజ,సివిల్ సప్లై డి టి నాగేందర్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మార్వో నాగార్జున రెడ్డి



హుజూర్ నగర్ జనవరి 21 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 2025 నూతన సంవత్సర నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ను ఎమ్మార్వో నాగార్జున రెడ్డి ఆవిష్కరించారు ఎమ్మార్వో ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్షరంతో సమాజ సేవ చేస్తున్న నిజం చెపుతాం న్యూస్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ప్రజా సమస్యలపై ప్రత్యేక కథనాలతో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున రెడ్డి నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ప్రతినిధి బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసేవారికి భవిష్యత్ లో గుర్తింపు..

### - మాజీమంత్రి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 21 నిజం చెపుతాంవైట్ హౌస్ లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా కే బోల్ సీజన్–5పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత యువజన కాంగ్రెస్ కు మూలమైన యువశక్తిని వెలికి తీసే గొప్ప కార్యక్రమం, లి'యంగ్ ఇండియా కే బోల్ – సీజన్ 5 ఈ గౌరవప్రదమైన కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.డి.అంజద్ అలి నల్లగొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ జమండ్ల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ తరలివెళ్తున్న సీపీఐఎంఎల్ పార్టీ మాస్లైన్ నాయకులు

**- లెనిన్ శత వర్ధంతి ముగింపు సభకు తరలివెళ్లిన నాయకులు**



నేరేడుచర్ల జనవరి, 21 నిజం చెపుతాం న్యూస్: హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న కామ్రేడ్ లెనిన్ శత వర్గంతి ముగింపు సభకు నేరేడుచర్లకు చెందిన సీపీఐ ఎంఎల్. మాస్క్రీన్ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, టీయుసీపీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పిఓడబ్ల్యూ డివిజన్ అధ్యక్షులు చందనబోయిన లక్ష్మి, ప్రధాన కార్యదర్శి వేమునూరు పావని, రైతు కూలి సంఘం నాయకులు బిక్షం, నాగేంద్ర, సైదులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి



**నేరేడుచర్ల మున్సిపల్ చివరి పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్.**

నేరేడుచర్ల జనవరి 21( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధికి కృషి చేసినట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం చివరి సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన నిధులు విడుదల కాలేదని, మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి చొరవ తీసుకోని నిధులు విడుదల చేయగా పట్టణ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మరో రూ.1.50 కోట్లతో పట్టణంలోని సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. డంపింగ్ యార్డు వలన పాత నేరేడుచర్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నందున యార్డు తరలింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈనెల 27తో పాలకవర్గం పదవీకాలం పూర్తి అవుతుందని, అయినప్పటికి మంత్రి ఉత్తమ్ సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, కమీషనర్ అశోక్ రెడ్డి. కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకటరెడ్డి. రణపంగ నాగయ్య, షేక్. షహనాజ్, తాళ్ళూరి సాయి, షేక్. బాష, కొదమగుండ్ల సరిత, బానోతు లలిత, నూకల సుగుణమ్మ, బైరెడ్డి జితేందర్ రెడ్డి, వేమూరి నాగవేణి, కుంకు సులోచన, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 26లోపు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

**- వ్యవసాయ అధికారి జావిద్.**

నేరేడుచర్లజనవరి, 21( నిజం చెపుతాం న్యూస్):నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని నేరేడుచర్ల ఏఓ జావిద్ మంగళవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. 31-12-2024 వరకు కొత్తగా పాసు పుస్తకాలు వచ్చిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ బుక్కు దరఖాస్తు ఫారంకు జత చేసి ఈనెల 26 లోపు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. రైతు బరోసా పతకం కింద ఖాతా నెంబర్ మార్పులు, వేరే కారణాలతో ఖాతానెంబర్లు మార్చాలనుకునే రైతులు 24-1-2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని, గతంలో చేసిన వారు అవసరం లేదని తెలిపారు.

# చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు



కోదాడ రూరల్ న్యూస్ జనవరి 21( నిజం చెపుతాం )జనవరి 21 వ తేదీ మంగళవారం సందర్భంగా చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి వారి కి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. ఈరోజు అన్నదాతలు కోదాడ వాస్తవ్యులు శ్రీ వోరుగంటి. నవీన్ దంపతులు వారి కుమార్తె చిరంజీవి లక్ష్మీ ధరణి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు, తదుపరి వారి చేతులు మీదుగా భక్తులు కు అన్నదానం ప్రసాదం అందజేశారు .. ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. తదుపరి ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య వారిచే స్వామి వారి దివ్య ఆశీస్సులు శాలువా తో సన్మానించారు.ఇట్టి కార్యక్రమం లో ఆలయం కమిటీ ఛైర్మన్ శ్రీ కోడారు. వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు లక్ష్మయ్య, చంద్రయ్య, సమ్మిరెడ్డి, వీరభద్రం, శ్రీనివాసరావు , మరియు రోజా భవాని, లావణ్య, మంగమ్మ, సుజాత, లక్ష్మి, పద్మ, కోదాడ నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.దాదాపు ఆరు వందల మందికి అన్నప్రసాదాన్ని అందజేశారు.

# లబ్ధిదారుల జాబితా రూపొందించడానికి గ్రామసభలు ప్రారంభం

నేరేడుచర్ల, జనవరి 21: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాల లబ్దిదారుల జాబితా రూపొందించడం కోసం నిర్వహిస్తున్న గ్రామసభలు మంగళవారం మండల వ్యాప్తంగా ప్రారంభమైనాయి. అక్కడక్కడ చిన్నచిన్న ఉద్రిక్తత నడమ తొలిరోజు గ్రామసభలు ముగిసాయి. కొంత మంది అర్హులకు పథకాలు రాలేదని గ్రామసభలో అదికారుల ఎదుట వాపోయ్యారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిదిలోని 1,2,3 వార్డుల్లో, మండలంలోని దాచారం, ఫత్తేపురం, పెంచికల్లు, దిర్శించర్ల గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించగా ఆయా గ్రామసభల్లో -అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకానికి ఎంపికైన లబ్దిదారుల జాబితాను ప్రదర్శించడంతో పాటు సభల్లో వారి పేర్లను చదివి వినిపించారు. దిర్శించర్ల గ్రామసభలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు రాలేదని, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకానికి ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారని, -అర్హులకు మాత్రం రాలేదని, అనర్హులకు వచ్చాయని అధికారులను ప్రశ్నించారు. రానివారు ఆందోళన చెందాల్సిన



పనిలేదని, ఇది నిరంతర ప్రక్రియ అని మరో విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి వస్తాయని, రానివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశాలలో ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, తాసీల్దార్ సురగి సైదులు, ఏఓ జావిద్, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత, కమీషనర్ అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్నవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య,



కొదమగుండ్ల సరిత, బానోతు లలిత, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చొత్తనూరు సత్యనారాయణ, ఏపీఓ శేఖర్, ఏపీఎం నాగేందర్, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా వివిధ వార్డు సభ లలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , చైర్ పర్సన్ గెల్లీ అర్చన రవి,వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్ జనవరి 21 నిజం చెపుతాం న్యూస్తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభించిన ప్రజా పాలనలో భాగంగా ఈరోజు హుజూర్నగర్ లో ఒకటి రెండు మూడు నాలుగు ఐదు ఆరు ఏడు వార్డులలో వార్డు సభలలో పాల్గొని పరిశీలించిన హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చన రవి,వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, అనంతరం అర్హుల దగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత పది సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులను,పెద ప్రజలకు ఇవ్వాలని సదుద్దేశంతో ఈ నెల 26నుండి రేషన్ కార్డ్ తో సహా ఇతర పథకాలకు శ్రీకారం చుట్ట నున్నారని,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అర్హుల జాబితా, నూతన రేషన్ కార్డులు వంటి వాటిని జారీ చేయడానికి అర్హులైన వారి అందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, రైతుబంధు నుండి అనర్హుల జాబితాను వార్డుల వారీగా విడుదల చేయడం జరిగిందని, ఎవరైనా లబ్ధిదారులు ఉంటే మరల అప్లై చేసుకోవచ్చని, దరఖాస్తు చేయని వారు ఉంటే మరల దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఈ నాలుగు రోజులపాటు ఇవ్వనున్నామని , అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారి జాబితానూ విడుదల చేయడం జరిగిందని, ఎవరి పేరు ఆయన రాని యెడల వారు కూడా మరల అప్లై చేసుకోవచ్చు అని వారు తెలియజేశారు. 21 నుండి 24 వరకు కూడా అందుబాటులో లేని వారికి కూడా స్థానిక మున్సిపాలిటీలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి ఆ తర్వాత కూడా దరఖాస్తులు స్వీకరించనున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



నాయకులు సులువ చంద్రశేఖర్ ,పగిడి నాగేంద్రబాబు, కడియాల రామకృష్ణ,వార్డు అధ్యక్షులు, వ్యవసాయ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆయా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు కెసిఆర్ కుటుంబానికి లేదు

**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

తుంగతుర్తి జనవరి 21 నిజం చెపుతాంకాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కుటుంబానికి లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్మాణం అవుతున్న ఏరియా దవాఖాన పనులను పరిశీలించి మాట్లాడారు. సంబంధిత కాంట్రాక్టర్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ,ఇందిరా క్రాంతి భరోసా పథకాలు, గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని విశేష స్పందన ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మోత్కూర్ అడ్డగూడూర్ తిరుమలగిరి నాగారం మద్దిరాల నూతనకల్ మండలాల లో కొనసాగుతున్న గ్రామసభలను పరిశీలించిన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియోజవర్గంలో మొదటి సంవత్సరం సుమారు 1300 కోట్లతో భారీగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా తిరుమలగిరిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అడ్డగూరు టు మోత్కూరు వరకు రోడ్డు, తిమ్మాపూర్ నుంచి నూతనకల్ వరకు రోడ్లు తుంగతుర్తి నుంచి రావులపల్లి వరకు రోడ్డు రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేతిరెడ్డి కాలువ మరమ్మత్తు పనులు అంగన్వాడి బిల్డింగులు తుంగతుర్తిలో సుమారు 45 కోట్ల రూపాయలతో భారీగా ఏరియా దవఖాన నిర్మాణం కొనసాగుతున్నట్లు తెలిపారు. రైతుల ఇచ్చిన మాట ప్రకారం 500 రూపాయలు బోనస్ తో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. కాలేశ్వరం పేరుతో కెసిఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కుటుంబానికి లేదని హెచ్చరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపర్ ఇండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మార్కెట్ వైస్ చైర్మన్



చింతకుంట్ల వెంకన్న తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు నరేష్ నాగరాజు కలకోట్ల మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

**- నేడు జిల్లా మండల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో...**

నేరేడుచర్ల, జనవరి 21 నిజం చెపుతాం న్యూస్: ఫిబ్రవరి 2న జరిగే ఉమ్మడి నేరేడుచర్ల మండల విశ్వబ్రాహ్మణ సంగం ఎన్నికలను జయప్రదం చేయాలని మట్టపల్లి విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్ర అద్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య, నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఎన్నికలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ ఎన్నికల్లో నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని విశ్వబ్రాహ్మణులు పాల్గొని విజయవతం చేయాలని కోరారు. అలాగే విశ్వబ్రాహ్మణ సత్రం నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని, అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చేపట్టాల్సిన విధానాల కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు సూరోజు సీతారాములు, కొత్తూరి వెంకటేశ్వర్లు, తునికిపాటి జగన్నాధచారి, లంకెలపల్లి శంకరాచారి, సూరోజు వెంకటేశ్వర్లు, ఉరిమళ్ల రాంమ్మూర్తి, దేవులపల్లి జనార్ధన చారి



వజ్జాల లింగాచారి, జానకిరామాచారి, , సూరోజు బ్రహ్మచారి, కాతోజు వెంకటచారి, మట్టాచారి. పుల్లయ్య విశ్వబ్రాహ్మణ సంఘం కార్పెంటర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గుట్ట మల్లారం రైతు వేదిక, ముత్యాలమ్మ నగర్ లో ప్రజా గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లారం రైతు వేదిక వద్ద మరియు ముత్యాలమ్మ నగర్ సమీపంలో నిర్వహించిన ప్రజా గ్రామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామ సభను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామసభలను ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలని ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తామని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి ఎండిఓ శ్రీనివాస్ రావు, ఎంఈఓ స్వర్ణ జ్యోతి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, , మహిళా నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



కోదాడ రూరల్ న్యూస్ జనవరి 21( నిజం చూపుతాం )ఈ నెల 23 న (గురువారం) సాయంత్రం 4గంటలకు కోదాడ మార్కెట్ యార్డ్ లో కోదాడ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరవుతారు. కావున ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా యూట్యూబ్ ఛానల్ సమస్త పత్రిక జర్నలిస్ట్ పెద్దలందరూ కూడా ఇట్టి ప్రమాణ స్వీకారోత్సవానికి హజరు కావాలని ప్రేమపూర్వకంగాఆహ్వానిస్తున్నాము.ఆహ్వానించు వారు వేపూరి తిరుపతమ్మ సుధీర్వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గం కోదాడ.

# సంక్రాంతి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రధానం..



భద్రాచలం జనవరి 21 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సంక్రాంతి సందర్భంగా ఈనెల 15వ తేదీన భద్రాచలం పట్టణంలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలిచిన విజేతలకు మంగళవారం బహుమతులను అందించారు. ఈ సందర్భంగా దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ జాతీయ చైర్మన్ బీవీ రాజు వైస్ చైర్మన్ కళ్యాణి ల ఆదేశానుసారం ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా మహిళలకు యువతలకు ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా పట్టణంలోని రెండు సెంటర్లలో ముగ్గుల పోటీలు నిర్వహించి గెలిచిన విజేతలకు బహుమతులు అందిస్తామని అన్నారు. ఈ పోటీల ద్వారా మహిళల్లో దాగి ఉన్న ప్రతి వెలికి తీసే అవకాశాలు ఉంటున్నాయని భవిష్యత్తులో మహిళల కోసం మరిన్ని కార్యక్రమం నిర్వహించేందుకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల కమలమ్మ స్రవంతి బి అరుణ తదితరులు పాల్గొనగా విజేతలకు చీరలు బహుమతిగా అందించారు.

# నాలుగు రోజులపాటు గ్రామసభలు నిర్వహించాలి..

**- ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు...!**



భద్రాచలం జనవరి 21 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:20 వార్డుల విస్తీర్ణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అతిపెద్ద పంచాయతీగా ఉన్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు నాలుగు రోజులపాటు గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులు ఎంపిక జరగాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఈనెల 26వ తారీకు నుండి ప్రభుత్వం ప్రారంభిస్తున్న నాలుగు పథకాలు నిజమైన అర్హులకు అందాలంటే పట్టణంలోని 20 వార్డులను ఒకరోజు ఐదు వార్డులు చొప్పున నాలుగు రోజులపాటు గ్రామ సభలు నిర్వహించి గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అదేవిధంగా నూతనంగా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల జాబితాలను తయారు చేసి పారిదర్శకంగా అర్హులను గుర్తించాలని ఆయన కోరారు. ఇప్పటికే రేషన్ కార్డులు సొంత ఇల్లు లేక వేలాది మంది పేదలు నూతన ప్రభుత్వం పై ఆశగా ఎదురుచూస్తున్నారని అరులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు అందాలంటే అధికారులు హడావుడిగా ఒక్కరోజు గ్రామ సభ పెట్టి గందరగోళానికి గురి చేయవద్దని నర్సారెడ్డి హితవు పలికారు. తక్కువ రోజులలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు సర్వే కొరకు అధికారులు బిఎల్ఓ లను ఒత్తిడికి గురి చేయటం సరైనది కాదని బిఎల్వోలు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10:00 దాకా సర్వే చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన అధికారులు గమనించి .లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మరిన్ని రోజులు పొడిగించి అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని లేని పక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభిస్తామని హెచ్చరించారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



**- హెల్మెట్ ధరించండి, ప్రాణాలను కాపాడుకోండి**

భద్రాచలం జనవరి 21( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ఆవశ్యకతను ప్రజలకు అందించేందుకు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య వినూత్నప్రచారాన్నిప్రారంభించారు. మంగళవారం నాడు కూనవరం రోడ్డులోఈకార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన డ్రైవర్లకు హెల్మెట్ ఆవశ్యకతను వినూత్నంగా వివరించారు. బాధ్యత గల పౌరులుగా, తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనే సందేశాన్ని స్పష్టం చేస్తూ, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న వారికి నమస్కారం చేయడం ద్వారా అవగాహన కల్పించడం చాలా మందిని ఆలోచింపజేసింది.నన్ను ధరించు – నిన్ను రక్షిస్తా"అనే సందేశంతో,హెల్మెట్ ధరించడమంటే ప్రాణాల పట్ల బాధ్యతగల మనుగడ అని ప్రజలకు వివరించారు.హెల్మెట్ రిక్వెస్ట్ చేస్తోంది:నన్ను ధరించి నీ ప్రయాణం సాగించు. నీ ప్రాణాలను కాపాడుతా"అంటూ ప్రజల దృష్టిని ఆకర్షించారు.భద్రాచలం ఆర్టీఏ కార్యాలయంనకు వచ్చే దరఖాస్తుదారులు, డ్రైవర్లకు ఉదాహరణలతో అవగాహన కల్పిస్తున్నట్లు వెంకట పుల్లయ్య తెలిపారు. ప్రతిరోజూ జరిగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామపంచయితి పరిధిలోని విప్పల సింగారం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ అధికారులు నిర్వహించిన ప్రజా గ్రామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామ సభను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటుచేసి ప్రతి పేద బడుగు బలహీన కుటుంబాలకు ఈనెల జనవరి 26 రిపబ్లిక్ డే నాడు ప్రతి పేద కుటుంబానికి అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందిరమ్మ ఇల్లు నిరంతర ప్రక్రియని అని లిస్టులో పేరు రాని వారు ఎవరు నిరుత్సాహ పడకూడదని ఈ నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 వందల ఇల్లు న కోటాలో వచ్చాయని ప్రతి ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తగా పెళ్లి అయిన వారికి రేషన్ కార్డ్స్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజాపాలన గ్రామసభలో ప్రజలే అర్హులను



గుర్తించాలని తెలియజేశారు నా నియోజకవర్గంలో పేదవాడు అయితే చాలు పార్టీలకు అతీతంగా అన్ని పథకాలు అందిస్తామని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి ఎండిఓ



శ్రీనివాస్ రావు, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు సత్యనారాయణ మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, , మహిళా నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా అర్హులకు పథకాలు పారదర్శకంగా అందేనా..?

**- గందరగోళంతో ముగిసిన గ్రామ సభలు**

**- గ్రామ సభలో నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు**

బోనకల్, జనవరి 21, నిజం చెపుతా%శీ%:రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మంగళవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. మొదటి రోజు పెద్దబీరవల్లి,జానకిపురం,చిన్నబీరవల్లిలక్ష్మీపురం,రామాపురం,గార్లపాడు,బ్రాహ్మణపల్లి రాయన్నపేట గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించడం జరిగింది. జానకిపురం గ్రామంలో జరిగిన గ్రామసభలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పాల్గొన్నారు. మరి కొన్ని గ్రామాల్లో మొదటిగా పంచాయతీ కార్యదర్శులు







గ్రామసభలో నాలుగు పథకాలకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను చదివి ఒక్కొక్క పథకానికి అర్హులైన జాబితాను చదివి వినిపించగా వీళ్లలో కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఆత్మీయ భరోసాకు అనర్హులను ఎంపిక చేశారని అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో అభ్యంతరం వ్యక్తం చేశారు.మరికొన్ని చోట్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పేర్లు చదివే క్రమంలో నిజమైన లబ్ధిదారులకు లిస్టులో పేర్లు లేవంటూ లక్ష్మీపురం గ్రామంలో కొద్దిసేపు గందరగోళం పరిస్థితి నెలకొనడంతో గ్రామసభలో పాల్గొన్న తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రూరావత్ రమాదేవి,గిరిధర్ గూగులోత్ లక్ష్మణ్ లు కొత్త దరఖాస్తులను స్వీకరించి అర్హులకు న్యాయం చేస్తామని,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు జారీ ప్రక్రియ నిరంతరం ప్రక్రియ జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సర్ది చెప్పడంతో గందరగోళం సర్దుమనగడంతో గ్రామ సభలు ప్రశాంతంగా ముగిశాయి.

# అన్నదాతలకు అండగా రావినుతల సొసైటీ...





**- సొసైటీని విజయపథం నడిపించడంలో కీలక పాత్ర**

**- మందు కట్టలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతా**

**- సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ**

బోనకల్,జనవరి21,మహా:మండల పరిధిలోని రావినూతల సహకార సంఘం సొసైటీ ఆళ్లపాడు రావినూతల గ్రామాలకు అనుసంధానంగా ఉంది. 2019లో జరిగిన సొసైటీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలుపొందిన మైనేని నారాయణ సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన నాటినుండి సొసైటీని విజయపథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.సొసైటీ పరిధిలో గల రైతులకు సకాలంలో రుణాలు ఇప్పించడంతోపాటు వారికి అవసరమైన మందు కట్టలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతూ వారి అవసరాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా సోమవారం మొక్కజొన్న సాగు చేసే రైతులకు యూరియా అందుబాటులో ఉండటంతో రావినూతల సొసైటీ పరిధిలో రైతులే కాకుండా మండలంలోని పలు గ్రామాల రైతులు యూరియా కోసం బారులు తీరారు ఇతర సహకార సంఘాల్లో లేని యూరియాను తెప్పించిన సొసైటీ చైర్మన్ మైనేని నారాయణను,సొసైటీ సీఈఓ రాంబాబును పలు గ్రామాల రైతులు అభినందిస్తున్నారు.

**యూరియాను అందించడం అభినందనీయం:రైతు డేగల శ్రీనివాసరావు(పెద్దబీరవల్లి)**

ప్రస్తుతం మొక్కజొన్న పంట పదును మీద ఉందని ఎదుగుదల కోసం పుష్పించడం కోసం యూరియా అవసరమని,ఈ సమయంలో రైతులకి యూరియా అందుబాటులో ఉంచిన రావినూతల సొసైటీ డైరెక్టర్ మైనేని నారాయణకి,సొసైటీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.




# నేడు యాదాద్రి గీరి ప్రదక్షిణలో పాల్గొననున్న కల్వకుంట్ల కవిత

యాదగిరిగుట్ట,జనవరి21(నిజంచెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా బుధవారం ఉదయం 5 గంటలకు గీరి ప్రదక్షణలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొననున్నారు. గీరి ప్రదక్షిణ అనంతరం కొండపైకి చేరుకొని స్వామివారిని దర్శించుకోనున్నారు.



# కలెక్టరే టీచర్ అయిన వేళ...



రాజాపేట,జనవరి21 (నిజంచెపుతాం) రాజాపేట మండలం నమిల ఉన్నత పాఠశాలను కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠాలు భోదించే క్రమాన్ని పరిక్షించారు.ఒక జిల్లా కలెక్టర్ విద్యపై మక్కువతో విద్యార్థుల కు పాఠాలు చెప్పి ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబట్టుకోవడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది..విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ అని పాఠశాలలో స్టూడెంట్స్ టీచర్లు గా ఒక రోజు పాఠాలు భోధన చేయడానికి మరో పేరుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక టీచర్ గా పాఠాలు బోధించి విద్యార్థుల టాలెంట్ ను పరిశీలించడం కలెక్టర్ భాద్యతల నిర్వహణ కు నిదర్శనంగా నిలిచింది.

# చౌటుప్పల్ లో పేకాట రాయుళ్ల అరెస్ట్



చౌటుప్పల్ జనవరి 21(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లో పేకాటరాయుళ్ల పేకాట ఆడుతుండగా పట్టుపడ్డారు.చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం శివారు శ్రీని కంపెనీ వెనక భాగంలో మంగళవారం సాయంత్రం పేకాటరాయళ్లు పేకాట ఆడుతున్నారన్న విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఎస్ఓటి పోలీసులు మరియు చౌటుప్పల్ ఎస్ఐ కృష్ణ మాల్ ల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా ఐదుగురు పేకాటరాయలు పట్టుబడ్డగా,ఒకరు తప్పించుకొని పారిపోయాడు.పట్టుబడిన వారిలో ఎల్బీనగర్ కు చెందిన బాల శివాజీ(26),మేడిపల్లి నివాసి కమాండల్ అశోక్ (55),చౌటుప్పల్ కు చెందిన పెనాల్టీ నవీన్ రెడ్డి(34),సమ్మిడి రమణ కుమార్,కృష్ణా జిల్లాకు చెందిన అంబటి శేఖర్ బాబు లను పోలీసులు అరెస్టు చేశారు.వీరి వద్ద నుంచి 47000/- వేల రూపాయల నగదు మరియు రెండు జతల ప్లేయింగ్ కార్డులు,2సెల్ ఫోన్లను స్వాధీనపరచుకొని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.